

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 07 | సంచిక 315 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 17, అక్టోబర్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# మతం మనిషిని నాశనం చేస్తుంది !



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

మత రాజకీయాలతో ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలుగుతోందని డా. బరిగెల శివ ఆవేదన వ్యక్తం చేశారు. దేవుడి పేరు చెప్పి ఓట్లు అడుగుతున్న పాలకులు పేదల ఆకలి తీర్చడంపై దృష్టి సారించాలని ప్రశ్నించారు. కరోనా తర్వాత పేద, మధ్యతరగతి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులకు పరిష్కారాలు చూపాలని డిమాండ్ చేశారు. కొందరి సంపద పెరుగుతుంటే సామాన్యుల జీవితాల్లో మార్పు ఎందుకు రావడం లేదని నిలదీశారు. నిరుద్యోగం, పేదరికం, వలసలు, వైద్య ఖర్చులు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు విద్య, ఉద్యోగాలు, వ్యాపార రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని సూచించారు. అంబేడ్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని ఆచరణలో చూపుతూ సామాజిక న్యాయాన్ని ప్రతి ఒక్కరికీ అందించాలని కోరారు. మత విశ్వాసాలను గౌరవిస్తూనే మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టే రాజకీయాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. యువత దేశ భవిష్యత్తును కాపాడే బాధ్యత తీసుకొని ప్రజా సమస్యలపై ప్రశ్నించాలని సూచించారు. మత నినాదాల కంటే ప్రజల సంక్షేమం, సమానత్వం, ఉపాధి, మానవత్వమే పాలనకు గీటురాళ్లు కావాలని డా. బరిగెల శివ స్పష్టం చేశారు.

2

మతం "మనిషిని"నాశనం చేస్తుంది.!

మతం ముసుగులో మానవత్వాన్ని చంపుకుంటున్నారు

మారుమోగిపోతున్న "మత" రాజకీయాలు

మునుపెన్నడు లేని మతం ముసుగు ప్రభుత్వాలు

దేశాన్ని మతం రొంపిలోనింపి నాశనం చేస్తున్నారు

మతం చదువుకు దూరం చేస్తుంది

మతం మనిషి జీవితాన్ని ఆగం చేస్తుంది

మతం మానవత్వపు విలువలను దిగజారుస్తుంది

మతం మనుషులను రాక్షసుల్లా తయారు చేస్తుంది

మత పిచ్చి రాజకీయాలు మనుషులకు పిచ్చి లేపుతున్నాయి

దేశ రాజకీయాల్లో మతపిచ్చి తాండవిస్తుంది

పద్ధతి తప్పిన ప్రభుత్వాలు మతాలను ప్రోత్సహిస్తున్నాయి :డాక్టర్ బరిగెల శివ

## పోలీసు యూనిఫామ్‌లో డ్యాన్స్ చేస్తే చర్యలు తప్పవు

యూనిఫామ్ గౌరవాన్ని కాపాడాలి

ప్రైవేట్ వేడుకల్లో యూనిఫామ్‌తో పాల్గొనడం సరికాదు

వైరల్ వీడియోలపై పోలీసు శాఖ క్రమశిక్షణపై చర్చ

నిబంధనలు ఉల్లంఘిస్తే శాఖాపరమైన విచారణ

సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలి: డీజీపీ

4






## తెలంగాణకు మరో దిగ్గజ కంపెనీ.. సీఎం రేవంత్‌తో హ్యుందాయ్ ప్రతినిధుల భేటీ

సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమైన హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ప్రతినిధులు

జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్లతో ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన

ఈ కేంద్రం ద్వారా 4,275 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడి

అనుమతులు వేగంగా జారీ చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్

తెలంగాణలో కార్ల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని హ్యుందాయ్‌కు ఆహ్వానం

5

### హైదరాబాద్ సహా పలు జిల్లాలకు వర్ష సూచన..ఐఎండీ ప్రకటన

ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో తెలంగాణలో వర్ష సూచన

హైదరాబాద్, వరంగల్ సహా 9 జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం

ఆంధ్రప్రదేశ్‌లోనూ పలుచోట్ల జల్లులు పడతాయని అంచనా

వారంగా కొనసాగుతున్న ఎండ వేడిమి నుంచి ప్రజలకు ఉపశమనం




## దౌర్జన్యపు గుప్పిట్లో హసన్‌పర్తి ఎమ్మార్వో కార్యాలయం!

రైతుల సమస్యలపై ప్రశ్నిస్తే ఒత్తిళ్లు, బెదిరింపులంటూ ఆరోపణలు

జర్నలిస్టులపై మానసిక ఒత్తిడికి ప్రయత్నిస్తున్నారంటూ జై భీమ్ సంస్థ ఆరోపణ

ప్రైవేట్ వ్యక్తుల వ్యవహారాలపై ప్రశ్నిస్తే బెదిరింపులంటూ విమర్శలు

ఉద్యోగుల పోస్టింగులు, కార్యాలయ నిర్వహణపై పలు అనుమానాలు

ఎమ్మార్వో కిరణ్ కుమార్ తీరుపై సమగ్ర విచారణకు డిమాండ్

ఆస్తులపై విచారణకు సిద్ధమని బహిరంగంగా ప్రకటించాలని జై భీమ్ సంస్థ సవాల్

"ప్రశ్నిస్తే పగబట్టడం ఎందుకు?" అంటూ నిలదీత

జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ వెంటనే స్పందించాలని డిమాండ్

రైతుల సమస్యలు పరిష్కరించాలి.. ప్రజలకు జవాబుదారీగా అధికారులు వ్యవహరించాలి

4

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# మతం "మనిషిని"నాశనం చేస్తుంది.!

## వాస్తవాలను ప్రచురించండి.. ఉపాధ్యాయుడిని ఇబ్బందులకు గురిచేయకండి

వ్యవస్థల ఆగడాలను బహిర్గతం చేయడం సబబే..
ఉపాధ్యాయుడు నర్సింహారెడ్డి
జై భీమ్ పత్రికతో నిజాన్ని పంచుకున్న ఉపాధ్యాయుడు నర్సింహారెడ్డి




**కమలాపూర్, అక్టోబర్ 16 (జై భీమ్ న్యూస్)**

తనపై ఇటీవల ప్రచురితమైన కొన్ని కథనాల్లో వాస్తవాలను వక్రీకరించి, తన వ్యక్తిగత, వృత్తిపరమైన ప్రతిష్టకు భంగం కలిగించేలా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని జెడ్పీహెచ్ఎస్ అంబాల ప్రభుత్వ ఉపాధ్యాయుడు అయిలేని నర్సింహారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవాలను తెలుసుకుని, అన్ని కోణాలను పరిశీలించిన అనంతరం వార్తలను ప్రచురించాలని ఆయన కోరారు. తనను అనవసరంగా ఇబ్బందులకు గురిచేయకుండా వాస్తవ పరిస్థితులను వెలుగులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. తాను ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ప్రభుత్వ నిబంధనలకు లోబడి, పూర్తి బాధ్యతతో విధులు నిర్వహిస్తున్నానని నర్సింహారెడ్డి స్పష్టం చేశారు. తనకు ఎలాంటి ఎల్ఐసీ ఏజెన్సీ లేదని, ఉపాధ్యాయ వృత్తి మినహా తాను ఎలాంటి ఇతర వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడం లేదని తెలిపారు. తన భార్య చట్టబద్ధంగా, స్వతంత్రంగా ఎల్ఐసీ ఏజెంట్‌గా పనిచేస్తున్నారని, ఆమె నిర్వహించే వృత్తిగత కార్యకలాపాలకు ప్రభుత్వ ఉద్యోగిగా తనకు ఎలాంటి సంబంధం లేదని వివరించారు. అయితే ఈ విషయాలను వాస్తవ పరిస్థితులతో సంబంధం లేకుండా తనకు ఆపాదిస్తూ కథనాలు ప్రచురించడం వల్ల తాను తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. గతంలో 2023లో కూడా ఒక విలేఖరి తనపై అవాస్తవ కథనం ప్రచురించి, అనంతరం తనను వ్యక్తిగతంగా కలవాలని కోరినట్లు నర్సింహారెడ్డి పేర్కొన్నారు. ఆ సమయంలో తాను కలవడానికి నిరాకరించానని, అప్పటి నుంచి తనపై వ్యక్తిగత కక్షతో తప్పుడు కథనాలు ప్రచురిస్తున్నారని ఆయన ఆరోపించారు. తాజాగా కూడా తనపై ప్రచురితమైన కథనాలు తన వ్యక్తిగత, వృత్తిపరమైన గౌరవానికి నష్టం కలిగించేలా ఉన్నాయని నర్సింహారెడ్డి అన్నారు. పత్రికా రంగం ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు వ్యవస్థల్లోని లోపాలను బహిర్గతం చేయడం ప్రజాస్వామ్యంలో సముచితమేనని, అయితే వార్తలు వాస్తవాల ఆధారంగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఒక ప్రభుత్వ ఉద్యోగిపై ఆరోపణలు వచ్చినప్పుడు సంబంధిత వ్యక్తి వివరణను కూడా తీసుకుని, వాస్తవాలను నిర్ధారించిన తర్వాతే వార్తలను ప్రచురించాలని కోరారు. తనను మానసికంగా వేధించే విధంగా నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని, దీనివల్ల తన కుటుంబం, వృత్తిపరమైన జీవితంపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై ప్రచురితమైన కథనాల్లోని ఆరోపణలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే చట్టపరమైన నిపుణులను సంప్రదిస్తున్నానని, అవసరమైతే తన పరువు, ప్రతిష్టకు భంగం కలిగించే కథనాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని నర్సింహారెడ్డి తెలిపారు. తప్పుడు ప్రచారాన్ని కాకుండా వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని, తనపై ఎలాంటి నిరాధార ఆరోపణలు చేయకుండా సంబంధిత వ్యక్తులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడం, సంబంధిత వ్యక్తుల వివరణను ప్రచురించడం, నిరాధార ఆరోపణలకు తావులేకుండా వార్తలను అందించడం ద్వారా ప్రజలకు సరైన సమాచారం అందించాలని నర్సింహారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## కిట్స్ వరంగల్‌లో రీల్ మేకింగ్ వర్క్‌షాప్

**హన్మకొండ, అక్టోబర్ 16 (జై భీమ్ న్యూస్)**







కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (ఎస్ఏసి) ఆధ్వర్యంలోని స్వామి వివేకానంద జన్మదిన వేడుకల క్లబ్ (ఎస్.వి.బీ.సీ), వివేకానంద కేంద్ర కన్యాకుమారి (వికేకే) సహకారంతో రీల్ మేకింగ్‌లో పాల్గొన్న విద్యార్థుల కోసం వర్క్‌షాప్, ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. క్యాంపస్‌లోని సివిల్ సెమినార్ హాల్‌లో జరిగిన కార్యక్రమాన్ని ముఖ్య అతిథి వివేకానంద కేంద్ర కన్యాకుమారికి చెందిన శ్రీనివాస్ గండికోట, గౌరవ అతిథి ప్రభుత్వ జూనియర్ కళాశాల, మంథని కెమిస్ట్రీ లెక్చరర్ డాక్టర్ జి. శ్రీధర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమానికి కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గండికోట మాట్లాడుతూ విద్యార్థులకు సాంకేతిక విద్యతో పాటు ఆరోగ్యం, మంచి జీవన విధానం, వ్యక్తిత్వ వికాసం కూడా ముఖ్యమని అన్నారు. స్వామి వివేకానంద జీవిత సందేశాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు యోగాసనాలు, శారీరక దృఢత్వంపై అవగాహన కల్పించారు. డాక్టర్ జి. శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రత, నైపుణ్యం, సృజనాత్మకత, ఆచరణాత్మక జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీన్ (స్టూడెంట్ అఫైర్స్) ప్రొఫెసర్ కె. శ్రీధర్, డాక్టర్ హెచ్. రమేష్ బాబు, డాక్టర్ కె. రాజేంద్ర ప్రసాద్, కె. గౌతమ్ రాజు, విద్యార్థి కోఆర్డినేటర్లు ఆర్. సాయి సంజన రెడ్డి, సిహెచ్. చైతన్య సాయి, వి. హన్సిక, పీఆర్ఓ డాక్టర్ డి. ప్రభాకరాచారి, టీపీఓ డాక్టర్ సిహెచ్. సతీష్ చంద్రతో పాటు అధ్యాపకులు, సిబ్బంది, 100 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు, దృశ్యాలను కిట్స్ వరంగల్ ఫోటోగ్రఫీ అండ్ మీడియా క్లబ్ సభ్యులు చిత్రీకరించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

**మతం ముసుగులో మానవత్వాన్ని చంపుకుంటున్నారు**
**మారుమోగిపోతున్న "మత" రాజకీయాలు**
**మునుపెన్నడు లేని మతం ముసుగు ప్రభుత్వాలు**
**దేశాన్ని మతం రొంపిలోనింపి నాశనం చేస్తున్నారు**
**మతం చదువుకు దూరం చేస్తుంది**
**మతం మనిషి జీవితాన్ని ఆగం చేస్తుంది**
**మతం మానవత్వపు విలువలను దిగజారుస్తుంది**
**మతం మనుషులను రాక్షసుల్లా తయారు చేస్తుంది**
**మత పిచ్చి రాజకీయాలు మనుషులకు పిచ్చి లేపుతున్నాయి**
**దేశ రాజకీయాల్లో మతపిచ్చి తాండవిస్తుంది**
**పద్ధతి తప్పిన ప్రభుత్వాలు మతాలను ప్రోత్సహిస్తున్నాయి : డాక్టర్ బరిగెల శివ**



**హైదరాబాద్(జై భీమ్ డెస్క్)**

మతం రాజకీయ నాయకులకు ఆయుధం లాగా మారి ప్రజాస్వామ్య విలువలను నాశనం చేసే వ్యసనంగా తయారైందని వాటి వల్ల ప్రజల జీవితాలు ఎటు తేల్చలేకపోతున్నారని డాక్టర్ బరిగెల శివ తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.భారతదేశాన్ని రక్షణ వలయంలో నిలుపాల్సిన ప్రభుత్వాలు మతాన్ని రెచ్చగొట్టి ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకుంటూ మతం ముసుగులోని రాజకీయాలకు పాల్పడుతూ దేశాన్ని సమూలంగా నాశనం చేసే ప్రయత్నం చేస్తున్నారని హెచ్చరించారు.భారతదేశం స్వతంత్ర భారతదేశంగా ఏర్పడిన నాటి నుండి నేటి వరకు రాజకీయపరమైన అంశాలపై మాత్రమే ఎన్నికలు జరిగేవని మతపరమైన విద్వేషాలు రాజకీయంలో పెద్దగా జోక్యం చేసుకునేవి కాదని తెలిపారు.రాను రాను రాజకీయం కాస్త మతంగా మారిపోయి దేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తూ నాశనం చేస్తుందని హెచ్చరించారు.ఏ మతానికి చెందిన సాంప్రదాయాలైనా మనుషుల విలువలను కాపాడడానికి మనుషుల ప్రాణాలను రక్షించడానికి మనుషుల విశ్వాసాన్ని బలపరుచుకోవడానికి మానవత్వ విలువలను సమాజంలో సరిసమానంగా వెదజిల్లాబడే విధంగా మాత్రమే ఉపయోగకరంగా ఉండేవని అలాంటి పరిస్థితుల నుండి ప్రస్తుతం దేశంలో మత పిచ్చి మాత్రమే దేశాన్ని శాసిస్తుందని రాజకీయం బలపడడం కోసం కేంద్ర ప్రభుత్వం బిజెపి మతం అనే ఆయుధాన్ని చేతిలో పట్టుకొని మైనర్ పిల్లలను నుండి మొదలుకొని వృద్ధాప్య వయసు కలిగిన వ్యక్తుల వరకు మత రాజకీయాలను పెంపొందిస్తూ మత రాజకీయాలను బలపరుస్తూ దేశాన్ని నాశనం చేయడంలో ఇష్టరాజ్యమైన పాలనను పాలిస్తున్నారని మండిపడ్డారు.మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భారతదేశానికి నరేంద్ర మోడీ లాంటి రాజకీయ నాయకుడు ప్రధాని కావడం వల్ల ఎంతో ప్రమాదమని 12 సంవత్సరాల క్రితమే తెలియజేయడమే కాకుండా దేశాన్ని నాశనం చేయడానికి మోడిలాంటి వ్యక్తి ఎక్కడ వెనకాడని నాడే గుర్తించి దేశ ప్రజలను అప్రమత్తం చేశారన్నారు.2014లో తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కెసిఆర్ నరేంద్ర మోడీపై విరుచుకుపడుతూ దేశంలో రూపాయి విలువను దిగజార్చడమే కాకుండా పేదల జీవితాలను బుగ్గిపాలు చేస్తున్న నిత్యవసరాల ధరలను పెంచి దేశంలో పేదరికాన్ని పెంపొందిస్తున్న నరేంద్ర మోడీపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ప్రధానిగా మోడీని గద్దె దించేంతవరకు దేశంలో ఐక్య ఉద్యమాలు సాగాలని ఆనాడే దేశ ప్రజలను అప్రమత్తం చేశారని గుర్తు చేశారు.తనకు సంపూర్ణ విశ్వాసం ఉందంటూ దేశంలో ఎక్కడో ఒకకాడ ఉద్యమం ప్రారంభమయ్యే ఆస్కారం ఉందని తనకు బలంగా విశ్వాసంతో కూడిన సంపూర్ణ నమ్మకం ఉందని తెలియజేస్తూ ఈ దేశం యువతదని యువత దేశాన్ని కాపాడుకోవాలని భవిష్యత్ దేశానికి యువత బాధ్యత వహించాలని రాజకీయ పండితుడు కెసిఆర్ ఆనాడే చెప్పడం వెనకాల దేశ భవిష్యత్తును ముందస్తుగా పసిగట్టగలిగిన వారైనారని గుర్తు చేశారు.మతపరమైన రాజకీయాలను దేశం నుండి పారదోలితేనే తప్ప దేశానికి రక్షణ లభించేలా లేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నట్లు గుర్తు చేశారు. దేశంలో ఎక్కడ చూసినా దేవుళ్ళ పేరిట దోచుకుంటున్నారని మతాల పేరిట మనుషులపై దాడులు చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్య దేశాన్ని పూర్తిగా నాశనం చేస్తుందన్నారు. దేశంలో మతపరమైన రాజకీయాలపై విశ్లేషణాత్మకంగా వివరించారు.

### దేశ రాజకీయాల్లో మతపరమైన పాత్ర..

హిందూ సెంటిమెంట్‌తో అధికారం.. పేదల బతుకుల్లో చీకట్లు! కరోనా తర్వాత ఎవరి సంపద పెరిగింది? అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతున్నా సామాజిక న్యాయం ఎక్కడ? బీజేపీకి డా.బరిగెల శివ సూటి ప్రశ్నలు! "దేవుడి పేరు చెప్పి ఓట్లు అడుగుతారు.. హిందువుల పేరుతో అధికారం కోరుతారు.. దేశాన్ని పాలిస్తారు.. మరి అదే హిందూ సమాజంలోని పేదవాడి ఆకలి ఎందుకు తీరడం లేదు? కొందరి సంపద లక్షల కోట్లకు చేరుతుంటే, పేదవాడి జీవితం ఎందుకు మారడం లేదు? అంబేద్కర్ రాజ్యాంగం అందరికీ హక్కులు కల్పించిన దేశంలో అవకాశాలు కొందరికే ఎక్కువగా ఎందుకు కనిపిస్తున్నాయి?" 140 కోట్లకు పైగా జనాభా ఉన్న భారతదేశంలో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, అనేక ప్రభుత్వ శాఖలు, భారీ బడ్జెట్లు ఉన్నాయి. అయినప్పటికీ పేదరికం, నిరుద్యోగం, వలసలు, వైద్య ఖర్చులు, ఆర్థిక అసమానతలు ఎందుకు కొనసాగుతున్నాయి? దేశంలో హిందువుల సంక్షేమం గురించి గొప్పగా మాట్లాడే బీజేపీ ప్రభుత్వం, పేద హిందువుల జీవన పరిస్థితులపై కూడా సమాధానం చెప్పాలని డా. బరిగెల శివ ప్రశ్నించారు.

### కరోనా తర్వాత ఎవరి బతుకులు మారాయి? ఎవరు ఇంకా పేదరికంలోనే ఉన్నారు?

కరోనా మహమ్మారి సమయంలో కార్మికులు ఉపాధిని కోల్పోయారు. చిన్న వ్యాపారులు నష్టపోయారు. అనేక కుటుంబాలు వైద్య ఖర్చుల కోసం అప్పులు చేశాయి. వలస కార్మికులు తమ సొంత ఊళ్లకు తిరిగి వెళ్లడానికి పడిన కష్టాలు దేశం చూసింది. కరోనా తర్వాత కొన్ని పెద్ద వ్యాపార సంస్థలు తమ కార్యకలాపాలను విస్తరించగా, అనేక చిన్న వ్యాపారాలు, అసంఘటిత రంగ కార్మికులు ఆర్థికంగా కోలుకోవడానికి పోరాడారు. అయితే ఈ మార్పుల ఫలితాలు సమాజంలోని అన్ని వర్గాలకు సమానంగా అందాయా? సంపన్నుల సంపద పెరుగుదలతో పాటు పేదల ఆదాయాలు కూడా పెరిగాయా? యువతకు స్థిరమైన ఉద్యోగాలు వచ్చాయా? చిన్న వ్యాపారులకు పెట్టుబడులు అందాయా? అప్పుల భారంతో ఉన్న కుటుంబాలు బయటపడ్డాయా? దేశ సంపద పెరిగిందని చెప్పడం ఒక్కటే అభివృద్ధి కాదు. పేదవాడి ఇంట్లో అన్నం ఉందా? అతని పిల్లలకు విద్య అందుతోందా? అనారోగ్యం వస్తే అప్పులపాలు కాకుండా చికిత్స పొందగలుగుతున్నాడా? ఇవే ప్రభుత్వ పాలనకు అసలైన పరీక్షలు!

### హిందువుల పేరుతో రాజకీయాలు.. పేద హిందువుల బతుకులకు భరోసా ఎక్కడ?

హిందూ సమాజంలో సంపన్నులు ఉన్నారు. మధ్యతరగతి కుటుంబాలు ఉన్నాయి. రోజువారీ కూలీపై ఆధారపడే పేద కుటుంబాలు కూడా ఉన్నాయి. అందరూ ఒకే ఆర్థిక పరిస్థితిలో లేరు. అయినప్పటికీ హిందువుల ఐక్యత గురించి రాజకీయ నాయకులు మాట్లాడుతున్నప్పుడు, అదే సమాజంలోని పేదల సమస్యలకు పరిష్కారాలు చూపడం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత. దేవాలయాలు, మతపరమైన కార్యక్రమాలు, ఆధ్యాత్మిక విశ్వాసాలను గౌరవించాలి. కానీ మతం పేరుతో రాజకీయ ప్రచారం చేస్తూ, ప్రజల ఉపాధి, విద్య, వైద్యం, ఆర్థిక భద్రత వంటి సమస్యలను పక్కన పెట్టకూడదు. హిందువుల ఓట్లు కావాలి.. కానీ పేద హిందువుల ఆకలి గురించి సమాధానం లేదా? హిందూ సెంటిమెంట్ కావాలి.. కానీ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే కార్యాచరణ ఎక్కడ? మతం పేరుతో ప్రజలను ఒకచోట చేర్చడం కంటే, వారి జీవితాలను మెరుగుపరిచే విధానాలను అమలు చేయడమే ప్రభుత్వాల ప్రధాన బాధ్యత కావాలి.

### సంపద కొందరి చేతుల్లో.. అవకాశాల కోసం పేదల పోరాటం!

దేశంలో అంబానీ, అదానీ వంటి ప్రముఖ పారిశ్రామికవేత్తలు భారీ వ్యాపారాలను నిర్వహిస్తున్నారు. మరోవైపు చిన్న వ్యాపారులు, కార్మికులు, రైతులు, నిరుద్యోగ యువత తమ జీవనోపాధి కోసం పోరాడుతున్నారు. పెద్ద సంస్థలకు బ్యాంకు రుణాలు, పెట్టుబడులు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఎలా అందుతున్నాయి? చిన్న వ్యాపారులకు రుణాలు పొందడంలో ఎలాంటి అడ్డంకులు ఉన్నాయి? ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన యువత పెద్ద పరిశ్రమలు స్థాపించడానికి అవసరమైన పెట్టుబడులు, మార్కెట్ అవకాశాలు పొందుతున్నారా? బ్యాంకు రుణాల ఎగవేతలు, ప్రజాధన వినియోగం, ప్రభుత్వ టెండర్లు, కార్పొరేట్ సంస్థలకు ఇచ్చే ప్రయోజనాలపై పూర్తి పారదర్శకత అవసరం. తప్పు చేసినవారు ఏ కులం, మతం లేదా ప్రాంతానికి చెందినవారైనా చట్టం ముందు బాధ్యత వహించాలి. పేదవాడికి చిన్న రుణం పొందడమే కష్టమైతే, పెద్ద వ్యాపార సంస్థలకు వేల కోట్ల రూపాయల రుణాలు ఎలా అందుతున్నాయి? రుణాల పంపిణీలో నిబంధనలు ఏమిటి? ఎగవేతలు జరిగితే ప్రజాధనాన్ని తిరిగి రాబట్టడానికి ప్రభుత్వం ఏం చేస్తోంది? ఇవి రాజకీయ విద్వేషంతో అడిగే ప్రశ్నలు కావు. ప్రజాధనం, ఆర్థిక న్యాయం, పారదర్శకతకు సంబంధించిన ప్రశ్నలు.

### అంబేద్కర్ రాజ్యాంగం ఉంది.. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సమాన అవకాశాలు ఎక్కడ?

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం విలువలతో కూడిన రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. అంటరానితనం నిర్మూలన, వివక్షకు వ్యతిరేకమైన హక్కులు, ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాన అవకాశాలు వంటి రాజ్యాంగ సూత్రాలు అణగారిన వర్గాల అభ్యున్నతికి ముఖ్యమైన పునాదులు. అయితే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన పిల్లలకు నాణ్యమైన విద్య అందుతోందా? ఉన్నత ఉద్యోగాలు, పరిపాలనా పదవులు, వ్యాపార యాజమాన్యం, ఆర్థిక వనరుల్లో తగిన అవకాశాలు లభిస్తున్నాయా? కుల వివక్ష, ఆర్థిక వెనుకబాటుతనం, పెట్టుబడుల కొరత వంటి సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయి? అగ్రవర్ణాల్లోని కొందరు సంపన్నులు పెద్ద వ్యాపార సామ్రాజ్యాలను నిర్మించగలుగుతున్నారు. అదే సమయంలో వెనుకబడిన వర్గాలకు చెందిన అనేక కుటుంబాలు విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన కోసం పోరాడుతున్నాయి. ఈ వ్యత్యాసాలకు చారిత్రక, సామాజిక, ఆర్థిక కారణాలను గణాంకాలతో విశ్లేషించాలి. అంబేద్కర్ పేరుతో జయంతులు నిర్వహించడం మాత్రమే సరిపోదు. ఆయన ఆశించిన సమానత్వం పేదవాడి జీవితంలో కనిపించాలి. రాజ్యాంగ హక్కులు కాగితాలకే పరిమితం కాకుండా ప్రతి పౌరుడికి వాస్తవ అవకాశాలుగా మారాలి!

### ఆసుపత్రులకు వెళ్తే అప్పులు.. కల్తీ వ్యాపారాలపై చర్యలు ఎక్కడ?

కరోనా తర్వాత ఆరోగ్యంపై ప్రజల్లో ఆందోళనలు పెరిగాయి. వైద్య ఖర్చులు, ఖరీదైన పరీక్షలు, మందుల ధరలు అనేక కుటుంబాలకు భారంగా మారుతున్నాయి. ఆహార కల్తీ, నకిలీ మందులు, వైద్య నిర్లక్ష్యం, అనవసర చికిత్సలపై ఆరోపణలు వచ్చినప్పుడు సమగ్ర విచారణ జరగాలి. ప్రతి కొత్త వ్యాధికి ఆసుపత్రులే కారణమని చెప్పలేం. కానీ వైద్యరంగంలో తప్పులు, మోసాలు జరిగినప్పుడు బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. నాణ్యమైన మందులు, సురక్షితమైన ఆహారం, అందుబాటులో ఉండే వైద్యం ప్రతి పౌరుడికి అందాలి. పేదవాడికి అనారోగ్యం వస్తే కుటుంబం అప్పులపాలవుతుంటే, ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థ బలోపేతం కావాల్సిన అవసరం లేదా? ప్రజల ప్రాణాల కంటే వ్యాపార లాభాలే ముఖ్యమయ్యే పరిస్థితులను అరికట్టాల్సిన బాధ్యత ఎవరిది?

### వలస కార్మికుల కన్నీళ్లకు సమాధానం ఎవరు చెబుతారు?

సొంత గ్రామంలో తగిన ఉపాధి దొరకక ఇతర రాష్ట్రాలకు వెళ్లి కూలి పని చేసే ప్రజలు ఉన్నారు. కుటుంబాన్ని వదిలి, తక్కువ వేతనాలతో, కష్టమైన పరిస్థితుల్లో పనిచేసే కార్మికులు దేశ ఆర్థిక వ్యవస్థకు తమ శ్రమను అందిస్తున్నారు. వలస వెళ్లడం తప్పు కాదు. కానీ స్థానికంగా స్థిరమైన ఉపాధి లేకపోవడం వల్ల కుటుంబాన్ని వదిలి వెళ్లాల్సి వస్తే, గ్రామీణ అభివృద్ధి, పరిశ్రమల స్థాపన, వ్యవసాయ మద్దతు, నైపుణ్య శిక్షణపై ప్రభుత్వాలు సమాధానం చెప్పాలి. హిందువైనా, ముస్లింలైనా, క్రైస్తవులైనా, దళితుడైనా, ఆదివాసీ అయినా, బీసీ వర్గానికి చెందినవాడైనా ప్రతి పౌరుడికి గౌరవంగా జీవించే అవకాశం ఉండాలి.

### బీజేపీ ప్రభుత్వానికి డా. బరిగెల శివ సూటి ప్రశ్నలు!

1. హిందూ సమాజంలోని పేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడటానికి తీసుకున్న చర్యల ఫలితాలు ఏమిటి?

2. కరోనా తర్వాత నిరుద్యోగం, పేదరికం, అప్పుల సమస్యలను తగ్గించడానికి ఏ ఫలితాలు సాధించారు?

3. పెద్ద సంస్థలకు ఇచ్చే రుణాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, ప్రజాధన వినియోగంపై పూర్తి పారదర్శకత ఉందా?

4. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు విద్య, ఉద్యోగాలు, పరిశ్రమలు, ఆర్థిక వనరుల్లో సమాన అవకాశాలు కల్పించడానికి ఏ చర్యలు తీసుకున్నారు?

5. వైద్య ఖర్చులు, కల్తీ ఆహారం, నకిలీ మందులు, వలస కార్మికుల సమస్యలపై ప్రభుత్వం ఎంతవరకు బాధ్యత వహిస్తోంది?

### డా.బరిగెల శివ తుది హెచ్చరిక!

"హిందువులమని నినాదాలు చేయడం కాదు.. పేద హిందువుల బతుకులు మార్చండి. దేవుడి పేరు చెప్పి ఓట్లు అడగడం కాదు.. ప్రజలకు ఉపాధి కల్పించండి. అంబేద్కర్ పేరు చెప్పడం కాదు.. ఆయన ఆశించిన సామాజిక న్యాయాన్ని అమలు చేయండి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు హామీలు మాత్రమే కాదు.. విద్య, ఆర్థిక స్వావలంబన, గౌరవప్రదమైన జీవితం అందించండి. 140 కోట్లకు పైగా జనాభా ఉన్న దేశంలో ఇంత పెద్ద ప్రభుత్వ వ్యవస్థ ఉండి కూడా పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు ఎందుకు కొనసాగుతున్నాయో పాలకులు సమాధానం చెప్పాలి. కొందరి సంపద పెరుగుతుంటే మరికొందరి జీవితాలు ఎందుకు ముందుకు సాగడం లేదో పరిశీలించాలి. ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రతి ప్రభుత్వాన్నీ ప్రశ్నించే హక్కు ప్రజలకు ఉంది. మతం పేరుతో కాదు.. రాజ్యాంగం పేరుతో ప్రశ్నిద్దాం. కులం పేరుతో విద్వేషం కాదు.. సామాజిక న్యాయం కోసం పోరాడుదాం. నినాదాల కంటే ప్రజల జీవితాల్లో మార్పు కోరుదాం. పేదవాడి ఆకలి తీరాలి. యువతకు ఉపాధి రావాలి. వైద్యం అందుబాటులో ఉండాలి. కుల వివక్ష అంతం కావాలి. అన్ని సామాజిక వర్గాలకు సమాన అవకాశాలు కలగాలి. ఇదే ప్రజాస్వామ్యానికి అర్థం.. ఇదే అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి!".

# పిఠాపురంలో స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాల్, పోలింగ్ కేంద్రాల పరిశీలన





**ఎన్నికల భద్రతపై పోలీసు అధికారులకు ఎస్పీ బిందు మాధవ్ కీలక సూచనలు**

**కాకినాడ/పిఠాపురం, అక్టోబర్ 15 (జై భీమ్ న్యూస్)**

పిఠాపురం మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణలో భాగంగా కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఐపీఎస్ శుక్రవారం పిఠాపురంలో పర్యటించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిఠాపురం పరిధిలోని రథాలపేట, ఇందిరానగర్, పిఠాపురం అగ్రహారం ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ చేపట్టిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు అధికారులు, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి క్యూలైన్లను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. వృద్ధులు, మహిళలు, దివ్యాంగులకు అవసరమైన సహకారం అందిస్తూ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. పోలింగ్ సమయంలో ఘర్షణలు, బెదిరింపులు, ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను అరికట్టాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో నిరంతరం నిఘా ఉంచాలని, ఏదైనా సమస్యాత్మక పరిస్థితి తలెత్తితే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో వాహనాల రాకపోకల కారణంగా ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని, అత్యవసర వాహనాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీసు, ఎన్నికల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, విధుల్లో ఉన్న సిబ్బంది సమయపాలన పాటిస్తూ అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. ప్రజలు ఎలాంటి భయం, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ పర్యటనలో పిఠాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సబ్‌ఇన్‌స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల ప్రాంతాల్లో టెలికాం నెట్‌వర్క్ పనులు వేగవంతం చేయాలి

**సెల్ టవర్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి: జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్**



**కాకినాడ, అక్టోబర్ 16 (జై భీమ్ న్యూస్)**

జిల్లాలోని మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో టెలికమ్యూనికేషన్ సేవలను మరింత మెరుగుపరిచేందుకు చేపట్టిన సెల్ టవర్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ టెలికాం సంస్థల ప్రతినిధులను ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్‌లో శుక్రవారం ఎయిర్‌టెల్, జియో, బీఎస్ఎన్ఎల్, ఐడియా, వొడాఫోన్ టెలికాం సంస్థల ప్రతినిధులతో జాయింట్ కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల్లో చేపట్టిన సెల్ టవర్ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనులు పూర్తికాకపోవడానికి గల కారణాలు, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ, సిగ్నల్ సమస్యలు అధికంగా ఉన్న మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన టెలిఫోన్, ఇంటర్నెట్ సేవలు అందించాలనే లక్ష్యంతో కొత్త సెల్ టవర్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని టెలికాం సంస్థల ప్రతినిధులు నిర్మాణ పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఎలాంటి జాప్యం లేకుండా సెల్ టవర్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు నెట్‌వర్క్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో నెట్‌వర్క్ సౌకర్యం అందుబాటులోకి రావడం వల్ల ప్రజలకు అత్యవసర సేవలు, విద్య, ఉపాధి, ప్రభుత్వ సేవలు, డిజిటల్ సేవలను సులభంగా వినియోగించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. టవర్ల నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో సంబంధిత తహసీల్దార్ల సమన్వయంతో టెలికాం సంస్థల ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. పనుల పురోగతిని పరిశీలించడంతో పాటు నిర్మాణాలకు ఎదురవుతున్న భూ సమస్యలు, అనుమతులు, ఇతర సాంకేతిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ప్రాంతంలో పనుల స్థితిగతులు, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలతో కూడిన సమగ్ర నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన టెలికాం సేవలు అందేలా సంబంధిత శాఖలు, టెలికాం సంస్థలు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఎయిర్‌టెల్, జియో, బీఎస్ఎన్ఎల్, ఐడియా, వొడాఫోన్ తదితర టెలికాం సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎల్నినో దెబ్బకు భగ్గుమంటున్న మార్కెట్.. జనం విలవిల!

**హైదరాబాద్, అక్టోబర్ 16 (జై భీమ్ న్యూస్):**

బతుకమ్మ, దసరా పండుగల వేళ నిత్యావసరాల ధరలు హడలెత్తిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వ్యాపించిన తీవ్ర ఎల్నినో ప్రభావం వల్ల వర్షాలు సరిగా పడక జలాశయాలు అడుగంటిపోవడంతో వరి, పప్పుధాన్యాల దిగుబడితో పాటు కూరగాయల ఉత్పత్తి దారుణంగా పడిపోయింది. ఈ పరిణామం మార్కెట్లో తీవ్ర కొరతకు దారితీయడంతో సరుకుల ధరలు ఆకాశాన్నంటాయి. దీనికి తోడు దసరా పండుగ ప్రయాణాల కోసం ఆర్టీసీ స్పెషల్ బస్సుల పేరిట 50 శాతం అదనపు ఛార్జీలు బాదడంతో పేద, మధ్యతరగతి కుటుంబాల నెలవారీ బడ్జెట్ తలకిందులై తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.మ్యాప్‌లు చూడండిదిగుబడి తగ్గడంతో వ్యాపారులు అడ్డగోలుగా రేట్లు పెంచేశారు. గత నెలలో హోల్‌సేల్‌లో కిలో రూ.65 ఉన్న హెచ్ఎంటీ జైశ్రీరాం బియ్యం ఏకంగా రూ.95కి చేరగా, రూ.45 ఉన్న సోనామసూరి రూ.70కి ఎగబాకింది. సెప్టెంబరులో కిలో రూ.76 ఉన్న శనగపప్పు ధర రూ.96కు, రూ.96 ఉన్న పెసరపప్పు రూ.110కి పెరిగాయి. గతంలో నెలకు నిత్యావసరాలు, కూరగాయల కోసం రూ.9,500 ఖర్చయితే, ప్రస్తుతం రూ.12 వేలు దాటుతుండటంతో సగం నెలకే పర్సులు ఖాళీ అయి అప్పులు చేయాల్సి వస్తోందని నగరవాసులు వాపోతున్నారు.నిత్యవసరాలతో పాటు ముడిపదార్థాలు, మెమరీ చిప్‌ల ధరలు పెరగడంతో స్మార్ట్‌ఫోన్లు, టీవీలు, ల్యాప్‌టాప్‌లు, ఏసీల ధరలు కూడా గణనీయంగా పెరిగాయి.

# కుష్టు వ్యాధి గుర్తింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**అక్టోబర్ 22 నుంచి నవంబర్ 4 వరకు ఇంటింటి సర్వే**



**హన్మకొండ, అక్టోబర్ 16 (జై భీమ్ న్యూస్)**

జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 22 నుంచి నవంబర్ 4 వరకు నిర్వహించనున్న కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ విజయ నిర్మల సూచించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో జిల్లా కార్యక్రమ నిర్వహణ అధికారులతో నిర్వహించిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించడం, వ్యాధి వ్యాప్తిని అరికట్టడం, ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అక్టోబర్ 22 నుంచి నవంబర్ 4 వరకు ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు తమ పరిధిలోని ఇళ్లను సందర్శించి ఇంటింటి సర్వే నిర్వహించాలని డాక్టర్ విజయ నిర్మల సూచించారు. కుష్టు వ్యాధి లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అనుమానిత లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వైద్య పరీక్షలకు పంపించాలని తెలిపారు. ప్రపంచంలో అత్యధిక కుష్టు వ్యాధి కేసులు భారతదేశంలో నమోదవుతున్నాయని ఆమె పేర్కొన్నారు. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి, వైద్యుల సూచన మేరకు బహుళ ఔషధ చికిత్స తీసుకుంటే సాధారణంగా ఆరు నుంచి పన్నెండు నెలల్లో వ్యాధి నయం చేయవచ్చని వివరించారు. వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే అంగవైకల్యం ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, శరీరంపై పాలిపోయిన లేదా రాగి రంగులో ఉండి స్పర్శజ్ఞానం తగ్గిన మచ్చలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. కుష్టు వ్యాధి వంశపారంపర్యంగా వచ్చే వ్యాధి కాదని, ప్రజలు వ్యాధి పట్ల భయాందోళనలకు గురికాకుండా అపోహలను తొలగించుకోవాలని కోరారు. ఇంటింటి సర్వేకు వచ్చే ఆరోగ్య సిబ్బందికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని, వ్యాధి లక్షణాలు ఉన్నట్లు అనుమానం వచ్చినప్పుడు ఎలాంటి సంకోచం లేకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కుష్టు వ్యాధి నిర్మూలనలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లాలోని వైద్యాధికారులు, కుష్టు వ్యాధి కార్యక్రమానికి సంబంధించిన పర్యవేక్షకులకు దృశ్య మాధ్యమ సమావేశం ద్వారా కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు కార్యక్రమం నిర్వహణ, అనుమానిత కేసులను గుర్తించే విధానం, గుర్తించిన కేసులకు అందించాల్సిన వైద్య సేవలు, తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి. మదన్ మోహన్ రావు, ఉప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి ప్రజా మాధ్యమ అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యాధికారి శ్రీనివాస్, జిల్లా కార్యక్రమ నిర్వహణ అధికారులు యెల్లయ్య, రవీందర్, దేవ్ సింగ్, సువార్త తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన మహిళల బతుకమ్మ సంబరాలు : డాక్టర్ అనితా రెడ్డి



**వరంగల్, అక్టోబర్ 16 (జై భీమ్ న్యూస్)**

ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్, వరంగల్ ఆధ్వర్యంలో సుబేదారీలోని సంస్థ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. సంస్థ మేనేజర్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి ముఖ్య అతిథిగా, సంస్థ సీఈఓ రామమూర్తి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. డాక్టర్ అనితా రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో మహిళలు, సంస్థ సిబ్బంది పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. కోలాటాలు, నృత్యాలు, బతుకమ్మ పాటలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గొప్ప పండుగ అని అన్నారు. ఇతర పండుగల్లో దేవతలను పూలతో పూజిస్తే, బతుకమ్మలో పూలనే అమ్మవారిగా కొలవడం ప్రత్యేకత అని తెలిపారు. మహిళలు తమ పసుపు, కుంకుమలను కాపాడే తల్లిగా గౌరమ్మను భక్తిశ్రద్ధలతో పూజిస్తారని చెప్పారు. బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పే విశిష్టమైన పండుగ అని ఆమె పేర్కొన్నారు. పండుగ అంటే పదిమందిని సంతోషపెట్టడమేనని, అందరూ కలిసి ఆనందంగా పండుగ జరుపుకోవడం ద్వారా ఐక్యత, సోదరభావం పెంపొందుతాయని అన్నారు. మహిళలు ప్రదర్శించిన కోలాటాలు, నృత్యాలు, బతుకమ్మ పాటలు అందరినీ ఆకట్టుకున్నాయని డాక్టర్ అనితా రెడ్డి తెలిపారు. అనంతరం మహిళలు, సిబ్బందికి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, సీఈఓ రామమూర్తి, మేనేజర్ శ్రీనివాస్, రమేష్, మహిళలు, సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

**అధికారుల సమన్వయంతో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలి: కలెక్టర్ హరేంధిర ప్రసాద్**



**కాకినాడ, అక్టోబర్ 16 (జై భీమ్ న్యూస్)**

జిల్లాలో పురపాలక ఎన్నికలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పిఠాపురం, గొల్లప్రోలు, పెద్దాపురం, సామర్లకోట పురపాలక సంఘాల్లో కలెక్టర్ పర్యటించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, ఓట్ల లెక్కింపు కేంద్రాలు, స్ట్రాంగ్ రూముల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సామగ్రి పంపిణీ, పోలింగ్ అనంతరం సామగ్రి స్వీకరణ, ఓట్ల లెక్కింపు, బ్యాలెట్ పెట్టెల భద్రతకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ప్రతి కేంద్రంలో విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, మైక్ వ్యవస్థ వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలని సూచించారు. స్ట్రాంగ్ రూముల వద్ద రెండు అంచెల భద్రత ఏర్పాటు చేసి, సీసీటీవీ కెమెరాలతో నిరంతరం నిఘా ఉంచాలని పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల సామగ్రి భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. రెవెన్యూ, మున్సిపల్, పోలీసు, విద్యుత్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు, మార్గదర్శకాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా అన్ని ఏర్పాట్లను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ పర్యటనలో మున్సిపల్ కమిషనర్లు ఎస్. దివిజ రాజేశ్వరరావు, కె. శ్రీకాంత్ రెడ్డి, పోలీసు, రెవెన్యూ, ఎన్నికల విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్ 65ఆరు లైన్ల విస్తరణ పనులకు ముహూర్తం ఫిక్స్.

**హైదరాబాద్, అక్టోబర్ 16 (జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్ నుంచి విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్?65) విస్తరణకు రంగం సిద్ధమైంది. ఏపీ, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు, సరుకు రవాణా వాహనాలకు ఈ జాతీయ రహదారి అత్యంత కీలకం. అయితే, ఈ రహదారిపై రద్దీ రోజురోజుకు పెరుగుతోంది. దీంతో నిత్యం ట్రాఫిక్ జామ్ ల కారణంగా వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా పండుగుల సమయాల్లో హైదరాబాద్ శివారు ప్రాంతాల నుంచి చౌటుప్పల్, నల్గొండ, సూర్యాపేట మీదుగా ఆంధ్రప్రదేశ్ వెళ్లే మార్గంలో రద్దీ విపరీతంగా ఉంటుంది. అంతేకాక ఈ రహదారిపై వాహనాల రాకపోకల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండటంతో ప్రమాదాలుసైతం చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం నాలుగు లైన్లుగా ఉన్న హైదరాబాద్ ? విజయవాడ జాతీయ రహదారిని ఆరులైన్లుగా విస్తరించేందుకు అనుమతి లభించింది. అయితే, రహదారి విస్తరణ పనులకు ముహూర్తం ఫిక్స్ అయింది.హైదరాబాద్ ? విజయవాడ జాతీయ రహదారి ప్రస్తుతం నాలుగు వరుసలుగా ఉంది. దీనిని ఆరు లైన్ల రహదారిగా అభివృద్ధి చేసేందుకు నిర్ణయించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# పోలీసు యూనిఫామ్‌లో డ్యాన్స్ చేస్తే చర్యలు తప్పవు

యూనిఫామ్ గౌరవాన్ని కాపాడాలి
ప్రైవేట్ వేడుకల్లో యూనిఫామ్‌తో పాల్గొనడం సరికాదు
వైరల్ వీడియోలపై పోలీసు శాఖ క్రమశిక్షణపై చర్చ
నిబంధనలు ఉల్లంఘిస్తే శాఖాపరమైన విచారణ
సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలి: డీజీపీ




**హైద్రాబాద్, అక్టోబర్ 16 (జై భీమ్ న్యూస్)**

పోలీసు యూనిఫామ్ ధరించి డ్యాన్స్ చేయడం, ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొనడం వంటి చర్యలు పోలీసు నిబంధనలకు విరుద్ధమని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేసినట్లు సమాచారం. యూనిఫామ్ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పోలీసు సిబ్బందిపై ఉందని ఆయన హెచ్చరించినట్లు పేర్కొంది. ఇటీవల కొంతమంది పోలీసులు యూనిఫామ్‌లో డ్యాన్స్ చేస్తున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఈ అంశంపై చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో పోలీసు యూనిఫామ్ కేవలం దుస్తులు మాత్రమే కాదని, అది బాధ్యత, అధికారం, క్రమశిక్షణకు ప్రతీక అని డీజీపీ పేర్కొన్నట్లు కథనంలో వెల్లడించారు. విధి నిర్వహణ సమయంలోనే కాకుండా యూనిఫామ్ ధరించిన ప్రతిసారీ దాని గౌరవం, ప్రతిష్ఠకు భంగం కలగకుండా వ్యవహరించాలని సూచించినట్లు తెలిపారు. ప్రైవేట్ వేడుకలు, ఇతర కార్యక్రమాల్లో యూనిఫామ్‌తో డ్యాన్స్ చేయడం లేదా శాఖ ప్రతిష్ఠకు విఘాతం కలిగించేలా ప్రవర్తించడం సరికాదని పేర్కొన్నారు. పోలీసు శాఖ నిబంధనలు, క్రమశిక్షణా నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ఉల్లంఘనలకు పాల్పడిన సిబ్బందిపై విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు సమాచారం. ప్రజల్లో పోలీసు యూనిఫామ్‌పై ఉన్న గౌరవాన్ని కాపాడేందుకు అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించినట్లు కథనం పేర్కొంది.

# విశ్వవిద్యాలయ అభివృద్ధి, పరిరక్షణ ప్రతి ఉద్యోగి బాధ్యత

సమయపాలన, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి
కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం



**వరంగల్, అక్టోబర్ 16(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ అభివృద్ధి, పరిరక్షణలో ప్రతి ఉద్యోగి, ప్రతి నాయకుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం సూచించారు. ఉద్యోగులు నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ సమయపాలన పాటించాలని, సామాజిక స్పృహతో పనిచేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం కాకతీయ విశ్వవిద్యాలయంలోని డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్‌లో విశ్వవిద్యాలయ పరిరక్షణ, నాయకత్వ బాధ్యతలు, ఉద్యోగుల విధులు, కర్తవ్యాలపై కీలక సమావేశం నిర్వహించారు. కొత్తగూడెం ఇంజినీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ అభివృద్ధి, పరిరక్షణలో ప్రతి ఉద్యోగికి, ప్రతి నాయకుడికి కీలకమైన బాధ్యత ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ హోదా, స్థానం, విధులకు అనుగుణంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సమయపాలన పాటిస్తూ విధులను సమర్థవంతంగా నిర్వర్తించడంతో పాటు సామాజిక స్పృహతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. విశ్వవిద్యాలయంలో నాయకత్వ బాధ్యతలు నిర్వహించే వారు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, ఉద్యోగులకు సరైన మార్గదర్శకత్వం అందించాలని ప్రొఫెసర్ రామచంద్రం పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలంటే ప్రతి ఉద్యోగి నిబద్ధతతో పనిచేయడంతో పాటు అందరూ సమన్వయంతో, సమష్టి కృషితో ముందుకు సాగాలని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో విశ్వవిద్యాలయ నాయకత్వం పాత్ర, బాధ్యతలు, ఉద్యోగుల విధులు, సమయపాలన, సామాజిక స్పృహ, పరస్పర సమన్వయం, విశ్వవిద్యాలయ అభివృద్ధి, పరిరక్షణకు సంబంధించిన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు తమ అభిప్రాయాలు, సూచనలను వెల్లడించారు. విశ్వవిద్యాలయ ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని ఉద్యోగ సంఘాలు, ఉద్యోగులు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశం నిర్వహణ, సమన్వయంలో కాకతీయ విశ్వవిద్యాలయ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డాక్టర్ పుల్లా శ్రీనివాస్ చొరవ చూపారు. వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# దౌర్జన్యపు గుప్పిట్లో హసన్‌పర్తి ఎమ్మార్వో కార్యాలయం!

రైతుల సమస్యలపై ప్రశ్నిస్తే ఒత్తిళ్లు, బెదిరింపులంటూ ఆరోపణలు
జర్నలిస్టులపై మానసిక ఒత్తిడికి ప్రయత్నిస్తున్నారంటూ జై భీమ్ సంస్థ ఆరోపణ
ప్రైవేట్ వ్యక్తుల వ్యవహారాలపై ప్రశ్నిస్తే బెదిరింపులంటూ విమర్శలు
ఉద్యోగుల పోస్టింగులు, కార్యాలయ నిర్వహణపై పలు అనుమానాలు
ఎమ్మార్వో కిరణ్ కుమార్ తీరుపై సమగ్ర విచారణకు డిమాండ్
ఆస్తులపై విచారణకు సిద్ధమని బహిరంగంగా ప్రకటించాలని జై భీమ్ సంస్థ సవాల్
"ప్రశ్నిస్తే పగబట్టడం ఎందుకు?" అంటూ నిలదీత
జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ వెంటనే స్పందించాలని డిమాండ్
రైతుల సమస్యలు పరిష్కరించాలి.. ప్రజలకు జవాబుదారీగా అధికారులు వ్యవహరించాలి




**హసన్‌పర్తి, అక్టోబర్ 16 (జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండల ఎమ్మార్వో కార్యాలయ వ్యవహారాలపై పలు ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రశ్నిస్తున్న జై భీమ్ సంస్థపై ఎమ్మార్వో కిరణ్ కుమార్ అసహనం వ్యక్తం చేస్తున్నారని, తోటి జర్నలిస్టుల వద్ద తమ సంస్థపై ప్రతికూల అభిప్రాయాలు కలిగించేలా మాట్లాడుతున్నారనే ఆరోపణలను జై భీమ్ సంస్థ చేసింది. ప్రజా సమస్యలపై ప్రశ్నించినప్పుడు వాటికి సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత అధికారులపై ఉండగా, ప్రశ్నించే వారిపైనే ఒత్తిళ్లు, బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు రావడం చర్చనీయాంశంగా మారిందని సంస్థ పేర్కొంది. హసన్‌పర్తి మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న భూ, రెవెన్యూ సమస్యలు, ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలకు అందాల్సిన సేవలు, కార్యాలయ కార్యకలాపాలపై జై భీమ్ సంస్థ వరుసగా వార్తలు ప్రచురిస్తున్నట్లు తెలిపింది. అయితే తమ వార్తలపై ఎమ్మార్వో కిరణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, "ఏ పేపర్ రాయడం లేదు.. ఒక్క జై భీమ్ మాత్రమే రాస్తోంది" అంటూ తమ సంస్థను అవహేళన చేస్తున్నారనే ఆరోపణలను సంస్థ చేసింది. వార్తల్లో వాస్తవం లేదని భావిస్తే ఆధారాలతో ఖండన ఇవ్వడం లేదా అధికారిక వివరణ ఇవ్వడం సరైన విధానమని, కానీ వార్తలు రాసినందుకు జర్నలిస్టులపై పగబట్టడం, మానసిక ఒత్తిడి తీసుకురావడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదని జై భీమ్ సంస్థ పేర్కొంది. "ప్రశ్నిస్తే పగబట్టడం ఎందుకు?" అని ప్రశ్నించిన సంస్థ, ప్రభుత్వ కార్యాలయాన్ని అడ్డం పెట్టుకుని అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వస్తే వాటిపై పారదర్శకంగా విచారణ జరిపించి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపింది. ప్రజల తరఫున ప్రశ్నించే మీడియాను బెదిరించడం లేదా మానసికంగా ఒత్తిడికి గురిచేయడం సరికాదని స్పష్టం చేసింది. అధికార పదవి ప్రజలకు సేవ చేసేందుకు ఇచ్చిందే తప్ప ప్రశ్నించే గొంతులను అణచివేయడానికి కాదని పేర్కొంది. ఎమ్మార్వో కార్యాలయంలో సీసీ కెమెరాల ఏర్పాటు, ఉద్యోగుల పోస్టింగులు, కార్యాలయ నిర్వహణ తదితర అంశాలపైనా సంస్థ పలు ప్రశ్నలు లేవనెత్తింది. కొందరు ఉద్యోగులకు అనుకూలంగా వ్యవహరిస్తూ వారి పోస్టింగులను కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొంది. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు అధికారికంగా స్పందించి వాస్తవాలను వెల్లడించాలని, ఆరోపణలు నిజమా కాదా అనేది సమగ్ర విచారణ ద్వారా తేల్చాలని కోరింది. ప్రభుత్వ కార్యాలయ వ్యవహారాల్లో ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం ఉందనే ఆరోపణలపైనా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని జై భీమ్ సంస్థ డిమాండ్ చేసింది. ప్రైవేట్ వ్యక్తుల కార్యకలాపాలను ప్రశ్నించినప్పుడు బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉంటే వాటిపై కూడా విచారణ జరపాలని, ప్రభుత్వ భూ, రెవెన్యూ వ్యవహారాల్లో మధ్యవర్తులకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని కోరింది. హసన్‌పర్తి మండల రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, రెవెన్యూ సంబంధిత ఇబ్బందులు, దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాలపై ఎమ్మార్వో కార్యాలయం ప్రత్యేక దృష్టి పెట్టాలని సంస్థ కోరింది. రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని, వారి కష్టాలను పట్టించుకోవాలని ప్రశ్నిస్తే అధికారులకు ఇంత కోపం ఎందుకని ప్రశ్నించింది. రైతుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి వాటిని వెలుగులోకి తీసుకువస్తున్న మీడియాపై ఆగ్రహం వ్యక్తం చేయడం సరికాదని పేర్కొంది. నిజాన్ని రాసే జర్నలిస్టు ఎవరి ముందు వంగి వంగి దండాలు పెట్టాల్సిన అవసరం లేదని, అధికారులను ప్రశ్నించడం వ్యక్తిగత శత్రుత్వం కాదని సంస్థ స్పష్టం చేసింది. వార్తల్లో తప్పులు ఉంటే వాటిని ఆధారాలతో ఖండించవచ్చని, కానీ జర్నలిస్టులపై వ్యక్తిగతంగా ఒత్తిళ్లు తీసుకురావడం లేదా ఇతర జర్నలిస్టుల వద్ద వారిపై ప్రతికూల ప్రచారం చేయడం సరికాదని తెలిపింది. ఎమ్మార్వో కిరణ్ కుమార్‌పై వస్తున్న ఆరోపణలు నిరాధారమైనవైతే, తనపై సమగ్ర విచారణ జరిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు బహిరంగంగా ప్రకటించాలని జై భీమ్ సంస్థ డిమాండ్ చేసింది. తన విధుల నిర్వహణ, కార్యాలయ వ్యవహారాలు, ఆస్తులకు సంబంధించిన ఆరోపణలు తదితర అంశాలపై సంబంధిత ఉన్నతాధికారులు లేదా చట్టపరమైన సంస్థల ద్వారా విచారణ జరిపించి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని కోరింది. ఆరోపణల్లో వాస్తవం లేదని తేలితే అదే విషయాన్ని ప్రజలకు అధికారికంగా తెలియజేయాలని, ఆరోపణలు నిజమని తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. తమ సంస్థను ఎలాంటి ఒత్తిళ్లు, బెదిరింపులతోనూ వెనక్కి తగ్గించలేరని జై భీమ్ సంస్థ స్పష్టం చేసింది. రైతులు, పేదలు, సామాన్య ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం కొనసాగిస్తామని, రైతు సంక్షేమం కోసం అవసరమైతే చట్టపరమైన పోరాటానికి కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపింది. ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కును ఎవరూ అడ్డుకోలేరని పేర్కొంది. హసన్‌పర్తి ఎమ్మార్వో కార్యాలయంపై వస్తున్న ఆరోపణలు, రైతుల సమస్యలు, ఉద్యోగుల పోస్టింగులు, సీసీ కెమెరాల ఏర్పాటు, ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం, మీడియాతో అధికారుల వ్యవహారశైలి తదితర అంశాలపై హనుమకొండ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ వెంటనే స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించాలని జై భీమ్ సంస్థ డిమాండ్ చేసింది. విచారణను నిష్పక్షపాతంగా నిర్వహించి ఆరోపణల్లో వాస్తవం ఉంటే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, ఆరోపణలు నిరాధారమని తేలితే ఆ విషయాన్ని కూడా ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని కోరింది. ప్రజా క్షేత్రంలో అధికారులపై విశ్వాసం నిలవాలంటే పారదర్శకత, జవాబుదారీతనం, నిష్పక్షపాత పరిపాలన అవసరమని, రైతుల సమస్యలను పరిష్కరించడం, ప్రజలకు అందుబాటులో ఉండటం, మీడియా ప్రశ్నలకు వాస్తవాలతో సమాధానం ఇవ్వడం అధికారుల బాధ్యత అని జై భీమ్ సంస్థ స్పష్టం చేసింది. ఈ ఆరోపణలపై ఎమ్మార్వో కిరణ్ కుమార్ అధికారిక వివరణ వెలువడాల్సి ఉందని, ఆయన వివరణ అనంతరం సంబంధిత అంశాలను కూడా ప్రజల ముందుకు తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొంది.

# భవానీ మాతగా భద్రకాళీ అమ్మవారి అలంకరణ

గంధోత్సవం, సాలభంజిక సేవలకు పోటెత్తిన భక్తులు.. రేపు రథోత్సవం





**వరంగల్, అక్టోబర్ 16 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారిని భవానీ మాతగా అలంకరించి విశేష పూజలు, అర్చనలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం నిర్వహించిన అనంతరం అర్చకులు అమ్మవారిని భవానీ మాతగా అలంకరించేందుకు అంగీకార ప్రార్థనలు నిర్వహించారు. అనుమతి లభించిన అనంతరం అమ్మవారిని భవానీ మాతగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎక్కడైతే భోగం ఉంటుందో అక్కడ మోక్షం ఉండదని, ఎక్కడైతే మోక్షం ఉంటుందో అక్కడ భోగం ఉండదని శాస్త్రాలు చెబుతున్నప్పటికీ అమ్మవారి భక్తులకు భోగమోక్షాలు రెండూ కలుగుతాయని విశ్వాసం. అమ్మవారు భవానీ రూపంలో శంకరుడికి సమస్త భోగాలను ప్రసాదిస్తారని శాస్త్రాలు పేర్కొంటున్న నేపథ్యంలో అమ్మవారిని భవానీ మాతగా అలంకరించినట్లు ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. భవానీ మాతగా అలంకరించిన అమ్మవారిని దర్శించుకోవడం ద్వారా భక్తులకు సకల భోగాలు, శ్రేయస్సు కలుగుతాయని ఆయన వివరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కాత్యాయనీ క్రమంలో, బోధాయన మహర్షి ప్రోక్త నవరాత్రి కల్పాన్ని అనుసరించి ధూమ్రమహా క్రమంలో ప్రత్యేక పూజారాధనలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి గంధోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. "గంధవతీ పృథివీ" అనే శాస్త్రోక్త భావన ప్రకారం గంధానికి పృథ్వీ తత్వంతో సంబంధం ఉన్నందున అమ్మవారికి గంధోత్సవం నిర్వహించడం వల్ల భక్తులకు భూములు, వ్యవసాయ భూములు, గృహాలు తదితర భూ సంబంధిత ఆస్తులు సమకూరడంతో పాటు భూ సంబంధిత సమస్యలు తొలగిపోతాయని ఆలయ అర్చకులు తెలిపారు. సాయంత్రం సాలభంజిక సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకిగా అమ్మవారు 18 మెట్లను అధిరోహించే ఈ సేవలో ఒక్కో మెట్టుపై ఉన్న శక్తి అమ్మవారిని ప్రశ్నించగా, అమ్మవారు సమాధానమిస్తూ ఒక్కో మెట్టును అధిరోహించినట్లు సేవను నిర్వహించారు. ఈ బ్రహ్మాండాన్ని అధిరోహించిన జగన్మాతను దర్శించుకోవడం వల్ల సకల ఐశ్వర్య సంపదలు, రోగ నివృత్తి, రాజద్వారంలో, రాజకార్యాల్లో విజయప్రాప్తి కలుగుతుందని ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. శుక్రవారం కావడంతో ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. శుక్రవారం రోజున ఉత్సవ కార్యక్రమాలకు ఉభయదాతలుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయభాస్కర్--రేవతి దంపతులు, కసిరెడ్డి సోమిరెడ్డి--కళావతి దంపతులు, మహేశ్వర్ రెడ్డి--గీతా దంపతులు, వేముల రోజ, దంతాల అనీష్య వ్యవహరించారు. వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కె. వెంకన్న కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకోగా, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఎన్ఈ దుర్గాప్రసాద్ తదితరులు కూడా అమ్మవారిని దర్శించుకున్నారు. పూజల అనంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లు, ప్రసాద వితరణ ఏర్పాట్లను ఆలయ చైర్మన్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు కమటం వేణుగోపాల్, గాధే శ్రవణ్ కుమార్ రెడ్డి, రమేష్ చంద్ భంగ్, మాడిశెట్టి సతీష్, కారంగుల సురేష్ బాబు తదితరులు పర్యవేక్షించారు. కాగా శనివారం ఉదయం దేవాలయంలో నూతనంగా తయారు చేయించిన రథాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి--నీలిమ దంపతులు దేవస్థానానికి స్వాధీనం చేయనున్నారు. అనంతరం సాయంకాలం దేవాలయంలో రథోత్సవాన్ని యథాపూర్వకంగా వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత తెలిపారు.

# గ్రేటర్ వరంగల్ బల్దియాలో ఆకాశాన్నంటేలా బతుకమ్మ సంబరాలు!






**సంప్రదాయ దుస్తుల్లో మురిసిన మహిళా ఉద్యోగులు**
**పూల పండుగతో కళకళలాడిన బల్దియా ప్రాంగణం**
**బతుకమ్మ పాటలు.. డీజే హోరు..**
**ఉద్యోగుల ఆటపాటలతో మూడు గంటల పాటు అంబరాన్నంటిన సంబరాలు**
**ఉద్యోగులందరికీ ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్ టి. వెంకన్న**

**వరంగల్, 16 అక్టోబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. పూల పండుగకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను బల్దియా అధికారులు, ఉద్యోగులు అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. వివిధ రకాల రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, మహిళా ఉద్యోగుల సంప్రదాయ వస్త్రధారణ, బతుకమ్మ పాటలు, ఆటపాటలతో బల్దియా ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. కార్యాలయ వాతావరణం కాసేపు పూలవనంలా మారగా, ఉద్యోగులందరిలో పండుగ ఉత్సాహం వెల్లివిరిసింది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు, పూల వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని బల్దియా ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహిళా ఉద్యోగులు తమ తమ ఇళ్ల నుంచి వివిధ రకాల పూలను తీసుకొచ్చి అందంగా బతుకమ్మలను పేర్చారు. తంగేడు, గునుగు తదితర పూలతో రంగురంగులుగా తీర్చిదిద్దిన బతుకమ్మలు అందరినీ ఆకట్టుకున్నాయి. సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబైన మహిళా ఉద్యోగులు బతుకమ్మల చుట్టూ చేరి పండుగ సంబరాల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

### మహిళా ఉద్యోగుల సందడితో కళకళలాడిన ప్రాంగణం

బతుకమ్మ వేడుకల్లో మహిళా ఉద్యోగులు ప్రధాన ఆకర్షణగా నిలిచారు. రోజువారీ విధుల్లో నిమగ్నమయ్యే అధికారులు, ఉద్యోగులు కార్యాలయ పనులకు కాసేపు విరామం ఇచ్చి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పూలతో పేర్చిన బతుకమ్మలను ప్రాంగణంలో ఏర్పాటు చేసి, వాటి చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు ఆలపించారు. 'వెళ్లిరావమ్మా బతుకమ్మ.. వెళ్లిరావమ్మా' అంటూ మహిళలు ఆలపించిన పాటలు ప్రాంగణమంతా మార్మోగాయి. ఒకరి తరువాత మరొకరు బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ, లయబద్ధంగా అడుగులు వేస్తూ సంబరాలను ఆస్వాదించారు. డీజే సంగీతానికి అనుగుణంగా ఉద్యోగులు నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు. దాదాపు మూడు గంటలపాటు సాగిన ఈ వేడుకల్లో నవ్వులు, కేరింతలు, పాటలు, నృత్యాలతో పండుగ వాతావరణం నెలకొంది. విధుల నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే ఉద్యోగులందరూ ఒకచోట చేరి సంప్రదాయ పండుగను జరుపుకోవడం వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. మహిళా ఉద్యోగులతోపాటు వివిధ విభాగాలకు చెందిన పురుష ఉద్యోగులు, ఇతర సిబ్బంది సైతం వేడుకల్లో పాల్గొని బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఉద్యోగుల మధ్య స్నేహభావం, పరస్పర ఆత్మీయత, ఐక్యతను చాటిచెప్పేలా ఈ వేడుకలు సాగాయి.

### అధికారుల సమక్షంలో ఘనంగా వేడుకలు

ఈ బతుకమ్మ సంబరాల్లో కమిషనర్ టి. వెంకన్న, అడిషనల్ కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాస్, కాశిబుగ్గ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, సిటీ ప్లానర్ రవీంద్ర రడీ కార్, చీఫ్ హార్టికల్చర్ ఆఫీసర్ బి. రమేష్, హార్టికల్చర్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి, టాక్స్ ఆఫీసర్ వై. రామకృష్ణ, చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఫర్ హెల్త్ వి. రాజారెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. వీరితోపాటు బల్దియాలోని వివిధ విభాగాలకు చెందిన అధికారులు, ఉద్యోగులు, ముఖ్యంగా మహిళా సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఉద్యోగులందరూ ఒక కుటుంబంలా కలిసిమెలిసి పండుగను జరుపుకోవడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చింది. బతుకమ్మ పండుగ కేవలం పూలను పేర్చి పూజించే వేడుక మాత్రమే కాకుండా, తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సంస్కృతికి, ప్రకృతితో మానవ సంబంధానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని కార్యాలయ ప్రాంగణంలోనూ ఘనంగా నిర్వహించడం ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల తమకున్న అభిమానాన్ని ఉద్యోగులు చాటిచెప్పారు.

### ఏర్పాట్లకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కమిషనర్ కృతజ్ఞతలు

బతుకమ్మ వేడుకలను పురస్కరించుకుని బల్దియా ప్రాంగణంలో చేపట్టిన ఏర్పాట్లకు సహకరించిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి కమిషనర్ టి. వెంకన్న ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరి సమష్టి సహకారంతోనే వేడుకలు ఇంత ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య విజయవంతమయ్యాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, భవిష్యత్ తరాలకు వాటి విశిష్టతను తెలియజేయాలని ఆయన ఆకాంక్షించినట్లు కార్యక్రమంలో వెల్లడించారు. పండుగలు ఉద్యోగుల మధ్య ఆత్మీయతను పెంపొందించడంతోపాటు, పరస్పర సహకారం, ఐక్యతకు దోహదపడతాయని ఈ వేడుకలు చాటిచెప్పాయి. అనంతరం బల్దియాలో పనిచేస్తున్న అధికారులందరికీ, ఉద్యోగులందరికీ, వారి కుటుంబ సభ్యులకు కమిషనర్ టి. వెంకన్న తన కుటుంబ సమేతంగా ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

### ఉద్యోగుల్లో నూతనోత్సాహం నింపిన పూల పండుగ

సాధారణంగా కార్యాలయాల్లో అధికారిక సమావేశాలు, పరిపాలనా కార్యకలాపాలతో గడిపే ఉద్యోగులు ఇలాంటి సాంస్కృతిక వేడుకల్లో పాల్గొనడం ద్వారా మానసిక ఉల్లాసాన్ని పొందుతారు. అదే స్ఫూర్తితో గ్రేటర్ వరంగల్ బల్దియాలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు ఉద్యోగులందరిలో నూతనోత్సాహాన్ని నింపాయి. విధులకు పరిమితం కాకుండా, తెలంగాణ సంప్రదాయ పండుగలను అందరూ కలిసికట్టుగా జరుపుకోవడం ద్వారా కార్యాలయంలో ఆత్మీయ వాతావరణం నెలకొంది. పూలతో పేర్చిన బతుకమ్మలు, సంప్రదాయ పాటలు, డీజే సంగీతం, ఉద్యోగుల నృత్యాలు, అధికారుల సహకారం.. ఇలా ప్రతి అంశం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దాదాపు మూడు గంటలపాటు కొనసాగిన సంబరాలు ఉద్యోగుల మదిలో మధురమైన జ్ఞాపకాలుగా నిలిచిపోయాయి. మొత్తంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పడంతోపాటు, ఉద్యోగుల ఐక్యతకు అద్దం పట్టాయి. పూల సౌందర్యం, పాటల మాధుర్యం, ఆటపాటల సందడితో బల్దియా ప్రాంగణం పండుగ శోభతో కళకళలాడింది. బతుకమ్మ సంబరాల సందడి మధ్య ముందస్తు దసరా శుభాకాంక్షలు వెల్లువెత్తడంతో కార్యాలయమంతా ఆనందోత్సాహాలతో నిండిపోయింది.

# తెలంగాణకు మరో దిగ్గజ కంపెనీ.. సీఎం రేవంత్‌తో హ్యుందాయ్ ప్రతినిధుల భేటీ

**సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమైన హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ప్రతినిధులు**
**జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్లతో ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన**
**ఈ కేంద్రం ద్వారా 4,275 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడి**
**అనుమతులు వేగంగా జారీ చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్**
**తెలంగాణలో కార్ల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని హ్యుందాయ్‌కు ఆహ్వానం**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రాబోతోంది. ప్రపంచ ప్రసిద్ధ ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా, రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్ల వ్యయంతో అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ద్వారా సుమారు 4,275 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. శుక్రవారం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఇంజినీరింగ్ ఎండీ చాంగ్యో చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ భేటీ సందర్భంగా తమ పెట్టుబడి ప్రణాళికలను సీఎంకు వారు వివరించారు. జహీరాబాద్‌లో నెలకొల్పబోయే ఆర్ అండ్ డీ కేంద్రం స్వరూపం, దాని ద్వారా లభించే ఉపాధి కల్పన వివరాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలియజేశారు. హ్యుందాయ్ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన అనుమతులను వెంటనే జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో, తెలంగాణలో కార్ల తయారీ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేయాలని హ్యుందాయ్ ప్రతినిధులను ఆయన ఆహ్వానించారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూల వాతావరణం ఉందని, ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు. ఈ భారీ పెట్టుబడితో జహీరాబాద్ ప్రాంతం ఆటోమొబైల్ హబ్‌గా మరింత అభివృద్ధి చెందనుండటంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు గణనీయంగా మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

# కానిపర్తి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి

**రికార్డులు, నివేదికల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన డాక్టర్ అప్పయ్య**




**కమలాపూర్, అక్టోబర్ 16(జై భీమ్ న్యూస్)**

కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కానిపర్తి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులు, నివేదికలను డాక్టర్ అప్పయ్య క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల నిర్వహణ, నివేదికల సమర్పణ, ఆరోగ్య సేవలకు సంబంధించిన వివరాలను సమీక్షించిన ఆయన వాటి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సిబ్బందికి సూచించారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. కానిపర్తి పల్లె దవాఖానలో కుక్క కాటుకు సంబంధించిన రేబిస్ వ్యాక్సిన్‌తో పాటు టి.టి. వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నాయని డాక్టర్ అప్పయ్య తెలిపారు. కుక్క కాటుకు గురైన ప్రజలు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి అందుబాటులో ఉన్న వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు అందుబాటులో ఉండేలా సిబ్బంది నిరంతరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిపర్తి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్, ఆరోగ్య విద్యాధికారి సీహెచ్ రవీందర్, ఆరోగ్య పర్యవేక్షకుడు శ్రీకాంత్, క్షయ వ్యాధి నోడల్ వ్యక్తి తౌటం ప్రభాకర్, ఏఎన్ఎం లావణ్య, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైలులో మర్చిపోయిన మొబైల్, విలువైన పత్రాల బ్యాగ్‌ను తిరిగి అప్పగించిన కాజీపేట రైల్వే పోలీసులు



**కాజీపేట, అక్టోబర్ 16 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

రైలులో మర్చిపోయిన మొబైల్ ఫోన్, విలువైన పత్రాలు ఉన్న బ్యాగ్‌ను కాజీపేట రైల్వే పోలీసులు సకాలంలో స్పందించి సురక్షితంగా ప్రయాణికురాలికి తిరిగి అప్పగించారు. తిరుచానూరు ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న శ్వేత అనే ప్రయాణికురాలు కాజీపేట రైల్వే స్టేషన్‌లో దిగిన అనంతరం తన బ్యాగ్ రైలులోనే మర్చిపోయిన విషయాన్ని గుర్తించారు. బ్యాగులో మొబైల్ ఫోన్‌తో పాటు విలువైన పత్రాలు ఉండటంతో వెంటనే కాజీపేట రైల్వే పోలీసులను సంప్రదించి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కాజీపేట రైల్వే ఎస్ఐ అభినవ్, సిబ్బంది తక్షణమే స్పందించారు. రైలు తదుపరి స్టేషన్‌కు చేరుకునేలోపు అక్కడి రైల్వే సిబ్బందితో సమన్వయం చేసుకుని బ్యాగ్‌ను గుర్తించి సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బ్యాగులో ఉన్న మొబైల్ ఫోన్, విలువైన పత్రాలను పరిశీలించి, వాటిని ప్రయాణికురాలు శ్వేతకు సురక్షితంగా తిరిగి అప్పగించారు. ప్రయాణికురాలి ఫిర్యాదుపై వేగంగా స్పందించి, ఇతర రైల్వే సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ మర్చిపోయిన వస్తువులను తిరిగి అందజేయడంపై కాజీపేట రైల్వే పోలీసులపై ప్రయాణికురాలు కృతజ్ఞతలు తెలిపారు. పోలీసుల సమయస్ఫూర్తి, బాధ్యతాయుతమైన సేవలు ప్రయాణికుల పట్ల వారి నిబద్ధతకు నిదర్శనంగా నిలిచాయి. ఈ సందర్భంగా ఎస్ఐ అభినవ్ మాట్లాడుతూ, "ప్రయాణికులు రైలు దిగే ముందు తమ లగేజీ, మొబైల్ ఫోన్లు, విలువైన వస్తువులు, ముఖ్యమైన పత్రాలను తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలి. ప్రయాణికుల భద్రతే మా ప్రధాన కర్తవ్యం. వారి ఆస్తుల పరిరక్షణకు రైల్వే పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారు" అని తెలిపారు.

# హైదరాబాద్ సహా పలు జిల్లాలకు వర్ష సూచన..ఐఎండీ ప్రకటన

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

గత వారం రోజులుగా తీవ్రమైన ఎండలతో ఇబ్బందులు పడుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ తీపి కబురు అందించింది. ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో దక్షిణ భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. దీని ప్రభావంతో తెలంగాణలోనూ వర్షాలు కురుస్తాయని స్పష్టం చేసింది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, ఖమ్మం, వరంగల్, హనుమకొండ, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా పలు జిల్లాల్లో అక్కడక్కడా చిరుజల్లుల నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. నేటి నుంచే వర్షాలు ప్రారంభమవుతాయని వాతావరణ శాఖ తెలపడంతో.. తీవ్రమైన ఉక్కపోత, వడగాడ్పులతో సతమతమవుతున్న ప్రజలకు ఇది పెద్ద ఊరట. రుతుపవనాల రాకతో ఉష్ణోగ్రతలు తగ్గి వాతావరణం చల్లబడనుంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# విదేశీయుల వివరాల నమోదు తప్పనిసరి!

**24 గంటల్లో ఆన్‌లైన్‌లో ఫారమ్-III సమర్పించాలి**
**నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు.. కఠిన చర్యలు తప్పవు**
**హోటళ్లు, హాస్టళ్లు, అద్దె గృహాల యజమానులు, విద్యా-వైద్య సంస్థలకు పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత హెచ్చరిక**



**వరంగల్, 16 అక్టోబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విదేశీయులకు వసతి కల్పించే హోటళ్లు, హాస్టళ్లు, అద్దె గృహాల యజమానులు, విద్యా సంస్థలు, వైద్య సంస్థల నిర్వాహకులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ సూచించారు. విదేశీయుల రాకపోకలకు సంబంధించిన వివరాలను నిర్దేశిత సమయంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు.

**24 గంటల్లో వివరాల నమోదు తప్పనిసరి**

ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్-2025లోని సెక్షన్ 8 ప్రకారం విదేశీ పౌరులు, ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా (రాజ×) కార్డుదారులు, నేపాల్, భూటాన్ దేశస్థులు సహా సంబంధిత విదేశీయుల రాక, వెళ్లిపోవడానికి సంబంధించిన వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. విదేశీయులు వసతికి వచ్చినప్పుడు, అలాగే వసతి నుంచి వెళ్లిపోయినప్పుడు సంబంధిత వివరాలను వారు వచ్చిన లేదా వెళ్లిన 24 గంటల్లోపు ఆన్‌లైన్ పోర్టల్‌లో ఫారమ్-III ద్వారా నమోదు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గతంలో ఈ ఫారమ్‌ను ఫారమ్-జగా పిలిచేవారని వివరించారు.

**హోటళ్లు, హాస్టళ్ల యజమానులు అప్రమత్తంగా ఉండాలి**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విదేశీయులకు వసతి కల్పించే హోటళ్ల నిర్వాహకులు, హాస్టళ్ల యజమానులు, అద్దె గృహాల యజమానులు ఈ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విదేశీయులకు వసతి కల్పించిన ప్రతి సందర్భంలోనూ సంబంధిత వివరాలను నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. అలాగే విదేశీ విద్యార్థులకు ప్రవేశాలు కల్పించే విద్యా సంస్థలు, విదేశీయులకు వైద్య సేవలు అందించే ఆసుపత్రులు, ఇతర వైద్య సంస్థల నిర్వాహకులు కూడా వర్తించే చట్టపరమైన నిబంధనలను పాటించాలని సూచించారు.

**ఉల్లంఘనలకు భారీ జరిమానాలు**

విదేశీయుల వివరాలను నిర్దేశిత గడువులోగా నమోదు చేయకపోతే ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్--2025లోని సెక్షన్ 23(బి) ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉందని పోలీస్ కమిషనర్ తెలిపారు. వ్యక్తిగత లేదా వాణిజ్య వసతి నిర్వాహకులు నిబంధనలను ఉల్లంఘించిన ప్రతి సందర్భంలో కనీసం రూ. 50,000 జరిమానా విధించే అవకాశం ఉందని పేర్కొన్నారు. విద్యా, వైద్య సంస్థలకు సంబంధించిన ఉల్లంఘనల విషయంలో కనీసం రూ. 1,00,000 జరిమానాతోపాటు నేర విచారణను ఎదుర్కోవాల్సి ఉంటుందని వివరించారు.

**నిబంధనలు పాటించి సహకరించాలి**

విదేశీయుల రాకపోకలకు సంబంధించిన వివరాల నమోదు చట్టపరమైన బాధ్యత అని, సంబంధిత వసతి నిర్వాహకులు, విద్యా--వైద్య సంస్థలు ఈ విషయంలో నిర్లక్ష్యం చేయరాదని పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత సూచించారు. నిర్ణీత గడువులో వివరాలను నమోదు చేయడం ద్వారా చట్టపరమైన సమస్యలను నివారించుకోవచ్చని తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సంబంధిత వ్యక్తులు, సంస్థల నిర్వాహకులు నిబంధనలపై అవగాహన పెంపొందించుకుని, చట్టప్రకారం తమ బాధ్యతలను నిర్వర్తించాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ప్రచురణకు ముందు గమనిక: చట్టంలోని సెక్షన్ 8, సెక్షన్ 23(బి), జరిమానాల కనీస మొత్తాలు, ఫారమ్-IIIకి సంబంధించిన నిబంధనలను అధికారిక చట్టం లేదా పోలీస్ కమిషనరేట్ ప్రకటనతో ఒకసారి ధ్రువీకరించడం మంచిది.

# బల్దియా బతుకమ్మ సంబరాల్లో ఉద్యోగుల డ్యాన్సుల జోష్!

**దేవరకొండ సమ్మయ్య, పోలేపాక సంధ్యారాణి, రాజు, ఎండీ రబ్బానీ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణ**

**వరంగల్, 16 అక్టోబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (బల్దియా) కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు ఉద్యోగుల నృత్యాలతో ఉత్సాహభరితంగా సాగాయి. డీజే పాటలకు ఉద్యోగులు వేసిన స్టెప్పులు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సీనియర్ అసిస్టెంట్ దేవరకొండ సమ్మయ్య, సీనియర్ అసిస్టెంట్ పోలేపాక సంధ్యారాణి, టౌన్ ప్లానింగ్ విభాగం ఉద్యోగి రాజు, ఎండీ రబ్బానీ తమ డ్యాన్సులతో సందడి చేశారు. వీరి ఉత్సాహభరితమైన నృత్యాలకు తోటి ఉద్యోగుల నుంచి మంచి స్పందన లభించింది. చప్పట్లు, కేరింతలతో బల్దియా ప్రాంగణం మార్మోగింది. విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే ఉద్యోగులు బతుకమ్మ పండుగ సందర్భంగా ఒకచోట చేరి ఆటపాటలతో ఆనందంగా గడిపారు. తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకల్లో ఉద్యోగుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, సంబరాలకు మరింత జోష్‌ను తీసుకొచ్చాయి.



# బల్దియా బతుకమ్మ సంబరాల్లో కాశిబుగ్గ సర్కిల్ సందడి!





**అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు..**
**పూల పండుగలో పాల్గొన్న డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి**
**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక: ప్రసన్న రాణి**
**ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు ముందస్తు దసరా శుభాకాంక్షలు**

**వరంగల్, అక్టోబర్ 16 (జై భీమ్ న్యూస్):**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (బల్దియా) కార్యాలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరిగాయి. బల్దియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంబరాల్లో భాగంగా కాశిబుగ్గ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి పాల్గొని బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, సంప్రదాయ దుస్తుల్లో మహిళల సందడి, బతుకమ్మ పాటలు, ఆటపాటలతో బల్దియా ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు, సంస్కృతి సంప్రదాయాల వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని బల్దియా కార్యాలయ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకల్లో భాగంగా కాశిబుగ్గ సర్కిల్ తరఫున డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి పాల్గొని పూల పండుగ సంబరాల్లో భాగస్వామ్యమయ్యారు. పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు, మహిళా ఉద్యోగుల సంప్రదాయ వస్త్రధారణ, పండుగ వాతావరణం అందరినీ ఆకట్టుకున్నాయి.

**పూల పండుగతో పులకించిన బల్దియా ప్రాంగణం**

దాదాపు మూడు గంటలపాటు కొనసాగిన ఈ వేడుకల్లో ఉద్యోగులందరూ ఉత్సాహంగా పాల్గొని ఆనందంగా గడిపారు. నిత్యం కార్యాలయ విధుల్లో నిమగ్నమయ్యే అధికారులు, ఉద్యోగులు ఒకచోట చేరి తెలంగాణ సంప్రదాయ పండుగను జరుపుకోవడంతో ప్రాంగణమంతా సందడి నెలకొంది. బతుకమ్మ పాటలు, ఆటపాటలు, పూల సోయగాలతో బల్దియా కార్యాలయం పండుగ వాతావరణాన్ని తలపించింది.

**కాశిబుగ్గ సర్కిల్ తరఫున పాల్గొన్న ప్రసన్న రాణి**

బల్దియా ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో కాశిబుగ్గ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి పాల్గొనడం ప్రత్యేకతను సంతరించుకుంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆమె ఆకాంక్షించారు. పండుగలు ప్రజల మధ్యనే కాకుండా ఉద్యోగుల మధ్య కూడా ఆత్మీయతను, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక అని, తరతరాలుగా వస్తున్న మన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె అభిప్రాయపడ్డారు. సంప్రదాయ పండుగలను అందరూ కలిసి జరుపుకోవడం ద్వారా మన సంస్కృతిపై గౌరవం మరింత పెరుగుతుందని తెలిపారు.

**ముందస్తు దసరా శుభాకాంక్షలు**

బతుకమ్మ వేడుకల సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. బతుకమ్మ, దసరా పండుగలు ప్రతి ఇంటా సంతోషాలు నింపాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. పండుగలు అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని శుభాకాంక్షలు తెలిపారు. మొత్తంగా బల్దియా ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పాయి. కాశిబుగ్గ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి పాల్గొనడంతో పాటు, అధికారులు, ఉద్యోగులు ఉత్సాహంగా వేడుకల్లో భాగస్వాములు కావడంతో పూల పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా సాగాయి. బతుకమ్మ పాటల మాధుర్యం, పూల అందాలు, ఆటపాటల సందడితో బల్దియా ప్రాంగణం ఆనందోత్సాహాలతో కళకళలాడింది.

# పార్టీలు మారినా రాజకీయ భవితవ్యం..?

**విశాఖపట్నం, అక్టోబర్ 16 (జై భీమ్ న్యూస్):**

నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించారు. ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రయాణం అంతా కాంగ్రెస్ పార్టీలోనే సాగింది. ముఖ్యమంత్రి పదవి నిర్వహించిన తర్వాత ఆయన రాజకీయ జీవితం ఒక్కసారిగా నెమ్మదించింది. పార్టీలు మారినా ఆయనకు ఎలాంటి రాజకీయ టర్నింగ్ పాయింట్ రాలేదునల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించారు. ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రయాణం అంతా కాంగ్రెస్ పార్టీలోనే సాగింది. ముఖ్యమంత్రి పదవి నిర్వహించిన తర్వాత ఆయన రాజకీయ జీవితం ఒక్కసారిగా నెమ్మదించింది. పార్టీలు మారినా ఆయనకు ఎలాంటి రాజకీయ టర్నింగ్ పాయింట్ రాలేదు. జై సమైక్య ఆంధ్ర పేరుతో కొత్త పార్టీ పెట్టినా ప్రయోజనం దక్కలేదు. మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరినా అక్కడ కూడా పెద్దగా గుర్తింపు దక్కలేదు. చివరకు ఆయన కాషాయ కండువా కప్పుకుని బీజేపీలో చేరారు. అయినప్పటికీ ఆయన రాజకీయ భవితవ్యం మాత్రం ఇంకా ఎక్కడా మారలేదు. ఆయనకు అపారమైన రాజకీయ అనుభవంతో పాటు మంచి పాలనాదక్షత ఉంది. బలమైన సామాజిక వర్గానికి చెందిన నేతగా మంచి పేరుంది. ఎలాంటి వివాదాలు లేని నాయకుడిగా అందరికీ సుపరిచితులు అయ్యారు. అన్ని అర్హతలు ఉన్నా కూడా ఆయనను రాజకీయ సిరి ఇప్పటివరకు పలకరించలేదు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను అధికారికంగా ప్రకటించింది. ఆ జాబితాలో నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేరు ఎక్కడా కనిపించలేదు. గవర్నర్లుగా ఎంపికైన వారంతా పూర్తిగా బీజేపీకి చెందిన నాయకులు కావడం ఇక్కడ విశేషం. కిరణ్ కుమార్ రెడ్డి మొదటి నుంచి కాంగ్రెస్ నేపథ్యం ఉన్న నేతగా గుర్తింపు పొందారు. కాషాయ పార్టీలో ఆయనను వలస నాయకుడిగా మాత్రమే చూస్తున్నారనే చర్చ జరుగుతోంది. ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న వారికే బీజేపీలో అత్యధిక ప్రాధాన్యత లభిస్తుందనే వాదన ఉంది. రాజ్ భవన్ పదవులు దక్కాలంటే పార్టీ సిద్ధాంతాలను పూర్తిగా ఒంటబట్టించుకోవాలని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఏపీలో కూడా పరిస్థితి ఇలాగే కొనసాగుతోంది. కేంద్ర పెద్దలు గవర్నర్ల ఎంపిక విషయంలో చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. కేవలం విధేయత మాత్రమే కాకుండా పార్టీ కోసం చాలాకాలంగా కష్టపడిన వారికే పదవులు దక్కుతున్నాయి. ఈ సమీకరణాల కారణంగానే నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి ప్రస్తుతం ఎలాంటి కీలకమైన పదవులు దక్కడం లేదు. ఆయన ఎదురుచూపులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. సరిగ్గా ఈ కారణాల వల్లే కిరణ్ కుమార్ రెడ్డి రాజకీయ ప్రయాణానికి కొంత అడ్డుకట్ట పడుతోంది. ఆయన తండ్రి కాలం నుంచి కుటుంబం మొత్తం కాంగ్రెస్ సిద్ధాంతాలకే కట్టుబడి ఉంది. అదే నేపథ్యం కారణంగా బీజేపీలోకి వచ్చినా సరే పార్టీలో అంతరాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆయనకు 2024 ఎన్నికలలో రాజంపేట లోక్ సభ స్థానం కేటాయించారు. అది ఆయనకు అత్యంత సొంత ఇలాకా అయినప్పటికీ విజయం సాధించలేకపోయారు. రాష్ట్రంలో కూటమి గాలి వీచినా ఆయన ఓటమి పాలు కావడం గమనార్హం. దాంతో పార్టీ పెద్దలకు ఆయన మీద ఉన్న నమ్మకం కొద్దిగా సడలిపోయింది. ఎవరికి ఏ పదవి ఇస్తే ఎంత లాభం ఉంటుందో పార్టీ అధిష్టానం బేరీజు వేసుకుంటుంది. కేవలం బీజేపీ మాత్రమే కాదు ఏ రాజకీయ పార్టీ అయినా ఇదే సూత్రం పాటిస్తుంది. కేవలం పదవులు ఇవ్వడం వల్ల వచ్చే మైలేజ్ ఎంత అనే లెక్కలు చాలా ముఖ్యం. ఈ రాజకీయ లెక్కల వల్లే కిరణ్ కుమార్ రెడ్డి ఆశించిన స్థాయి గుర్తింపును పొందలేకపోతున్నారు. భవిష్యత్తులో ఆయన ఈ అడ్డంకులను ఎలా దాటుతారనేది చూడాలి. తొలినాళ్లలో కిరణ్ కుమార్ రెడ్డి రాజ్యసభకు వెళ్లాలని తీవ్రంగా ప్రయత్నాలు చేశారు. పెద్దల సభ ద్వారా నేరుగా కేంద్ర మంత్రి పదవిని దక్కించుకోవాలని ఆయన ప్లాన్ వేసుకున్నారు. అయితే బీజేపీలోని ప్రస్తుత రాజకీయ సమీకరణల దృష్ట్యా ఆ ప్లాన్ వర్కవుట్ కాలేదు. దాంతో ఆయన తన ఆలోచనలను మార్చుకుని ఒక నిర్ణయానికి వచ్చారు. తనకున్న సీనియారిటీతో పాటు మాజీ సీఎం హోదాను దృష్టిలో పెట్టుకున్నారు. ఈ పదవుల కంటే గవర్నర్ పదవి అయితే చాలా మెరుగని ఆయన గట్టిగా నమ్ముతున్నారు. అందుకే ప్రస్తుతం ఆయన చూపు పూర్తిగా రాజ్ భవన్ వైపు మాత్రమే నిలిచింది. ఈ కారణంగానే ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు కొద్దిగా దూరంగా ఉంటూ వస్తున్నారు. ఢిల్లీలోని బీజేపీ కేంద్ర పెద్దలతో నిత్యం టచ్‌లో ఉంటూ లాబీయింగ్ చేస్తున్నారు. అలాగే ఏపీలో కూటమి సారథి చంద్రబాబుతో కూడా మంచి సంబంధాలు కొనసాగిస్తున్నారు. అన్ని ప్రయత్నాలు చేస్తున్నా కూడా అనుకున్నది సాధించడంలో వెనుకబడిపోతున్నారు. నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి భవిష్యత్తులో రాజ్ భవన్ యోగం దక్కుతుందా లేదా అనేది పూర్తిగా బీజేపీ పెద్దల దయ మీద ఆధారపడి ఉంది. కేంద్ర నాయకత్వం ప్రతి విషయాన్ని చాలా ఆచితూచి అడుగులు వేస్తూ నిర్ణయిస్తుంది. ఈ విషయంలో అధిష్టానం సానుకూల నిర్ణయం తీసుకుంటే ఆయన త్వరలోనే గవర్నర్ కావచ్చు. ఒకవేళ అది కుదరకపోతే మరో విడత వరకు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఆ శుభదినం ఎప్పుడు వస్తుందో ఎవరికీ స్పష్టత లేదు. అంతవరకు ఆయన కేవలం వేచి చూడటమే ఏకైక మార్గంగా మిగిలిపోయింది. రాజకీయాల్లో ఎవరికైనా సరే సరైన సమయం రావాల్సిందేనని అందరూ అంటుంటారు. కిరణ్ కుమార్ రెడ్డి విషయంలో కూడా అదే సూత్రం వర్తిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎన్నో పదవులు అనుభవించిన ఆయన చివరి దశలో ఎలాంటి పదవి అందుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. రాబోయే రోజుల్లో ఆయన రాజకీయ ప్రయాణం ఏ మలుపు తిరుగుతుందో వేచి చూడాలి. తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో ఈ పరిణామాలు ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశంగా మారాయి.

# కేంద్ర మంత్రివర్గంలో వేడెక్కిన రీషఫుల్

**ఢిల్లీ, అక్టోబర్ 16 (జై భీమ్ న్యూస్):**

కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం దీపావళి పండుగకు ముందే తమ మంత్రివర్గంలో భారీ మార్పులు, చేర్పులు చేపట్టనుందనే ఊహాగానాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. కేంద్ర సహాయ మంత్రి ఎల్. మురుగన్ తన మంత్రి పదవితో పాటు రాజ్యసభ్యత్వానికి హఠాత్తుగా రాజీనామా చేయడంతో కేబినెట్ విస్తరణపై చర్చ ఒక్కసారిగా వేడెక్కింది. గతంలో పలుమార్లు వాయిదా పడుతూ వచ్చిన ఈ కసరత్తుకు ఇప్పుడు అధిష్ఠానం ఆఖరి రూపం ఇస్తోందని, త్వరలోనే కొత్త మంత్రుల చేరిక, ప్రస్తుత మంత్రుల శాఖల మార్పులపై స్పష్టత రానుందని సమాచారం. తమిళనాడులో బిజెపిని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకే మురుగన్ రాజీనామా చేశారని పార్టీ వర్గాలు చెప్తున్నప్పటికీ, కేంద్రంలో ఖాళీ అయిన పదవులను భర్తీ చేయడం అధిష్ఠానానికి అత్యవసరంగా మారింది. అంతకుముందు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో విద్యాశాఖ బాధ్యతలను ప్రహ్లాద్ జోషికి అదనంగా అప్పగించారు. ఈ నేపథ్యంలో అదనపు భారంతో ఉన్న శాఖలను విభజించి, కొత్త ముఖాలకు అవకాశం కల్పించడంతో పాటు దక్షిణాది రాష్ట్రాల్లో పార్టీ ప్రాతినిధ్యాన్ని పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. బి.ఎల్. వర్మ, హర్దీప్ సింగ్ పూరి, జార్జ్ కురియన్, రవ్నీత్ సింగ్ బిట్టు వంటి కీలక నేతల రాజ్యసభ పదవీకాల ముగింపు, పునరుద్ధరణ అంశాలు కూడా కేబినెట్ కూర్పును ప్రభావితం చేస్తున్నాయి.

# సుప్రీంకోర్టు కేసులు క్లియర్ కాగానే ఆ 23 స్థానాల్లో ఎన్నికలు

**కాకినాడ, అక్టోబర్ 16 (జై భీమ్ న్యూస్):**

ఏపీలో 123 అర్బన్ లోకల్ బాడీస్ ఉండగా ప్రస్తుతం 10 నగర పంచాయతీలు, 77 మున్సిపాలిటీలు, 13 కార్పొరేషన్లకు మాత్రమే ఎలక్షన్ నోటిఫికేషన్ జారీ అయింది. సుప్రీంకోర్టులో కేసుల కారణంగా 4 మున్సిపల్ కార్పొరేషన్లు, 15 మున్సిపాలిటీలు, 4 నగర పంచాయతీలకు ప్రస్తుతం నోటిఫికేషన్ రిలీజ్ కాలేదు. సుప్రీంకోర్టు కేసులు క్లియర్ కాగానే ఆ 23 స్థానాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు ఏపీ ఎలక్షన్ ప్రధాన కమిషనర్. సమీప గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల్లో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై ప్రస్తుతం సుప్రీంకోర్టు విచారణ నడుస్తోంది. ఈ వ్యవహారంలో ఏపీ ప్రభుత్వానికి కోర్టు నోటీసులు జారీ చేసింది. విలీన ప్రక్రియను నిలిపివేస్తూ మధ్యంతర స్టే ఇచ్చేందుకు నిరాకరించినప్పటికీ.. ప్రభుత్వం తీసుకునే చర్యలన్నీ తుది తీర్పునకు లోబడి ఉంటాయని స్పష్టం చేసింది. అన్ని పిటిషన్లపై నవంబర్ 17న సుప్రీంకోర్టులో తుది విచారణ జరగబోతోంది. న్యాయపరమైన వివాదం కారణంగా ఎన్నికలు నిర్వహించలేని పట్టణ స్థానిక సంస్థల జాబితాలో మొత్తం 23 ప్రాంతాలున్నాయి. వీటిలో రాజమండ్రి, కాకినాడ, మంగళగిరి, శ్రీకాకుళం లాంటి కీలక కార్పొరేషన్లు ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలు, ఏలూరు జిల్లాలోని ఒక మున్సిపాలిటీలో ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ పడింది. పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం, పాలకొల్లు, తణుకు, తాడేపల్లిగూడెంతో పాటు.. ఏలూరు జిల్లా చింతలపూడి మున్సిపాలిటీల ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడలేదు. భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లులో విలీన గ్రామాల ప్రజలు కోర్టును ఆశ్రయించారు. తణుకులో వార్డుల డీలిమిటేషన్ కారణంగా ఎన్నికలు ఆగాయి.రాజమండ్రి కార్పొరేషన్‌కు సంబంధించిన కేసు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. విలీన గ్రామాల ప్రజలు రాజమండ్రి కార్పొరేషన్ ఏకపక్ష నిర్ణయాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పిటిషన్ హైకోర్టులో.. విచారణ దశలో ఉన్న కారణంతో ఎన్నికలు తాత్కాలికంగా నిలిపివేశారు. కుశాలపురం పంచాయతీ విలీనంపై గ్రామస్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో..



శ్రీకాకుళం కార్పొరేషన్ ఎన్నికలు ఆగాయి. 2005 తర్వాత శ్రీకాకుళం మున్సిపాలిటీలో ఎన్నికలు జరగలేదు. 12ఏళ్లుగా శ్రీకాళహస్తి మున్సిపాలిటీలో ఎన్నికలు జరగడం లేదు. ఈసారి కూడా వారికి నిరాశే ఎదురైంది. విలీన గ్రామాలు కేసు, వార్డుల విభజన పెండింగ్ ఉండటంతో.. ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇవ్వలేదు.విజయనగరం జిల్లా రాజాం నగర పంచాయతీలో కోర్టు కేసుల కారణంగా 21ఏళ్లు ఎన్నికలు జరగలేదు. ఇటీవలే విలీన గ్రామాల పిటిషనర్లు కేసు విత్ డ్రా చేసుకోవడంతో ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినా.. వార్డుల విభజన పూర్తికాకపోవడంతో.. రాజాంలోనూ ఎన్నికల జరపడం లేదు. శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస మున్సిపాలిటీకి చివరగా 2014లో ఎన్నికలు జరిగాయి. వార్డుల విభజన సరిగా లేదని టీడీపీ నేత కోర్టును ఆశ్రయించడంతో.. గ్రేడ్ 2 మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయినప్పటికీ కోర్టు వివాదం కారణంగా ఎన్నికలు నిర్వహించడం లేదు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని మూడు మున్సిపాలిటీలు, ఒక కార్పొరేషన్‌లో ఎన్నికలు ఆగాయి. పల్నాడు జిల్లాలోని నర్సరావుపేట, గుంటూరు జిల్లాలోని పొన్నూరు, బాపట్ల జిల్లాలోని బాపట్ల మున్సిపాలిటీతో పాటు మంగళగిరి కార్పొరేషన్ ఎన్నికలకు బ్రేక్ పడింది. వార్డుల పునర్విభజన, ఓటర్ జాబితా, రిజర్వేషన్లు ఖరారు కాకపోవడంతో ఎన్నికలు ఆపారు.కావలి మున్సిపాలిటీ పరిధిలో తమను కలపొద్దు అంటూ కావలి రూరల్ మండలం చౌదరిపాలానికి చెందిన వ్యక్తులు కోర్టును ఆశ్రయించారు. దీంతో గతంలో ఇక్కడ ఎన్నికలు జరగలేదు. అల్లూరు నగర పంచాయతీ, గూడూరు మున్సిపాలిటీల్లో విలీన గ్రామాల ప్రజలు కోర్టును ఆశ్రయించడంతో రెండుచోట్ల ఎన్నికలు జరగడం లేదు. మార్కాపురం జిల్లా పొదిలి నగర పంచాయతీలోనూ సేమ్ సీన్. విలీన గ్రామాల ప్రజలు కోర్టు మెట్లెక్కడంతో ఎన్నిక ఆగింది. ప్రకాశం జిల్లా కందుకూరు మున్సిపాలిటీలో వార్డుల విభజన ఆలస్యం కావడంతో తొలిదశలో ఎన్నికలు జరపడం లేదు. బి. కొత్తకోట మున్సిపాలిటీపై కోర్ట్ కేసు వెనక్కి తీసుకున్నా.. తుది తీర్పురాకపోవడంతో ఎన్నిక ఆగింది. అన్ని కేసులపై నవంబర్ 17న సుప్రీంకోర్టు విచారణ జరుపుతుండటంతో.. కోర్ట్ కేసు క్లియర్ అయ్యి ఎన్నికలు నిర్వహిస్తారా అని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు

# విశాఖ పోర్ట్‌కు అరుదైన ఘనత..

**విశాఖపట్నం, అక్టోబర్ 16 (జై భీమ్ న్యూస్):**

విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సరుకు నిర్వహణలో మరో కీలక మైలురాయిని అధిగమించింది. 2026?27 ఆర్థిక సంవత్సరంలో కేవలం 196 రోజుల్లోనే 50 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకును నిర్వహించింది. అక్టోబర్ 13, 2026 నాటికి మొత్తం 50,007,081 టన్నుల కార్గోను నిర్వహించడం ద్వారా ఈ ఘనతని సాధించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గత రికార్డుతో పోలిస్తే 17 రోజులు, అంతకుముందు రికార్డుతో పోలిస్తే 28 రోజుల ముందుగానే ఈ ఘనతను సాధించింది. 2025?26 ఆర్థిక సంవత్సరంలో ఇదే మైలురాయిని చేరుకోవడానికి 213 రోజులు, 2024?25లో 224 రోజులు సమయం పట్టిందని పోర్ట్ అధికారులు ప్రకటన జారీ చేశారు.పోర్ట్ ఈ ఘనతను సాధించడంలో కృషి చేసిన ట్రాఫిక్ విభాగాన్ని చైర్‌పర్సన్ జె.ఎస్. బింద్రా, ఐఆర్‌టీఎస్, డిప్యూటీ చైర్‌పర్సన్ రోష్ని అపరాంజి కోరాటి అభినందించారు. ఇదే స్ఫూర్తితో సమష్టిగా కృషి చేసి, 2026?27 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 100 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో నిర్వహణ లక్ష్యాన్ని సాధించాలని సిబ్బందికి సూచించారు.13 అక్టోబర్ 2026: 196 రోజుల్లో 50 ఎంఎంటీ కార్గో నిర్వహణ మైలురాయిని అధిగమించింది.7 అక్టోబర్ 2026: 180 రోజుల్లో 45 ఎంఎంటీ కార్గో నిర్వహణను సాధించింది.3 సెప్టెంబర్ 2026: 156 రోజుల్లో 40 ఎంఎంటీ కార్గోను నిర్వహించింది.1 సెప్టెంబర్ 2026 ? ఎస్‌పీఎం: బెల్జియం జెండాతో ప్రయాణిస్తున్న నౌకకు బెర్తింగ్ సదుపాయం కల్పించింది. 339.50 మీటర్ల పొడవు, 60.04 మీటర్ల వెడల్పు కలిగిన ఈ నౌక ఎస్‌పీఎం బెర్త్ వద్ద బెర్తింగ్ పొందిన అతిపెద్ద ముడి చమురు రవాణా నౌకగా నిలిచింది15 ఆగస్టు 2026: 137 రోజుల్లో 35 ఎంఎంటీ కార్గో నిర్వహణను సాధించింది.11 ఆగస్టు 2026 ? ఈక్యూ-1ఏ నౌక నుంచి 36,800 టన్నుల సున్నపురాయిని బల్క్ రూపంలో అన్‌లోడ్ చేసింది.23 జూలై 2026: 114 రోజుల్లో 30 ఎంఎంటీ కార్గో నిర్వహణను సాధించింది.3 జూలై 2026 ? 94 రోజుల్లో 25 ఎంఎంటీ కార్గో నిర్వహణ మైలురాయిని చేరుకుంది.జూన్ 2026 ? ఒక క్యాలెండర్ నెలలో అత్యధికంగా 2,158,712 టన్నుల ముడి చమురును అన్‌లోడ్ చేసి రికార్డు సృష్టించింది.14 జూన్ 2026: 76 రోజుల్లో 20 ఎంఎంటీ కార్గో నిర్వహణను సాధించింది. నౌకకు బెర్తింగ్ సదుపాయం కల్పించింది. 292 మీటర్ల పొడవు, 45 మీటర్ల వెడల్పు కలిగిన ఈ పరిమాణంలోని నౌక ఈక్యూ-1 వద్ద బెర్తింగ్ పొందడం ఇదే తొలిసారి.1 జూన్ 2026 ? ఈక్యూ-1ఏ: 818 నౌక నుంచి 36,010 టన్నుల మాంగనీస్ ఖనిజాన్ని అన్‌లోడ్ చేసింది.మే 2026 ? నెలలో అత్యధికంగా 1,858,169 టన్నుల ముడి చమురును అన్‌లోడ్ చేసింది.11 మే 2026: 41 రోజుల్లో 10 ఎంఎంటీ కార్గో నిర్వహణను సాధించింది.25 ఏప్రిల్ 2026 ? ఈక్యూ-1: నౌకకు బెర్తింగ్ సదుపాయం కల్పించింది. 260 మీటర్ల పొడవు, 43 మీటర్ల వెడల్పు కలిగిన ఈ నౌకకు బెర్తింగ్ కల్పించడం ద్వారా మరో కీలక మైలురాయిని నమోదు చేసింది.

# జనసేనలో చేరిన వంగవీటి రాధాకృష్ణ..

### విజయవాడ మేయర్ స్థానంపై ఉత్కంఠ

**విజయవాడ, అక్టోబర్ 16 (జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ బుధవారం జనసేన పార్టీలో చేరారు. ఆయనతో పాటు తిరుపతికి చెందిన ప్రణీత్ ప్రమోద్ కూడా జనసేన కండువా కప్పుకున్నారు. రాజధాని అమరావతిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయవాడ మేయర్ రేసులో వంగవీటి రాధాకృష్ణ, తిరుపతి మేయర్ రేసులో ప్రణీత్ ప్రమోద్ జనసేన అభ్యర్థులుగా బరిలోకి దిగే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.వంగవీటి మోహనరంగా తనయుడు వంగవీటి రాధాకృష్ణ జనసేనలో చేరబోతున్నారని నిన్నటి నుంచి పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. విజయవాడలో పలుచోట్ల ఫ్లెక్సీలు సైతం కనిపించాయి. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం రాధాకృష్ణ జనసేనలో చేరారు. మొన్నటివరకూ రాధాకృష్ణ సతీమణికి జనసేన నుంచి విజయవాడ మేయర్ గా ఛాన్స్ ఇస్తారని చర్చ జరిగింది. అయితే విజయవాడ మేయర్ పదవి అన్ రిజర్వ్‌డ్‌గా ప్రకటించడంతో సమీకరణాలు ఒక్కసారిగా మారిపోయాయి. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్లు



మొత్తం 123 ఉండగా.. 100 స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. వంగవీటి రాధాకృష్ణ ఒక్కసారి ఎమ్మెల్యే అయ్యారు. ఆయన 2004లో కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2008 లో ప్రజారాజ్యం పార్టీలో చేరగా, 2009 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. 2014లో వైఎస్సార్ సీపీ నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2019 అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని రోజుల ముందు ఆయన టీడీపీలో చేరిన ఆయన అదే పార్టీలో కొనసాగారు. అయితే విజయవాడ నగర మేయర్ స్థానం అన్‌రిజర్వుడ్‌గా కేటాయించడం, కూటమి పొత్తుల్లో భాగంగా ఈ మేయర్ పీఠాన్ని జనసేనకు కేటాయిస్తారనే నడిచింది. దాంతో వంగవీటి రాధాకృష్ణ జనసేన పార్టీలో చేరారని విజయవాడలో, అటు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్డీయే కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటుపై చర్చలు ఇంకా కొలిక్కి రాలేదు. సీఎం క్యాంప్ ఆఫీసులో సీఎం చంద్రబాబుతో జనసేన పార్టీ అగ్రనేతలు నాదెండ్ల మనోహర్, లింగమనేని రమేశ్, హరిప్రసాద్, ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడు కూడా పాల్గొని సీట్ల కేటాయింపు, పోటీ చేసే స్థానాలపై సుదీర్ఘంగా చర్చించారు.

# గోదావరి-కావేరి అనుసంధానం సాధ్యమేనా?

**విజయవాడ, అక్టోబర్ 16 (జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే అధినేత జోసెఫ్ విజయ్‌ల మధ్య జరిగిన సమావేశం దక్షిణ భారత రాజకీయ, జలవనరుల వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. చారిత్రకంగా చెన్నై నగర తాగునీటి అవసరాల కోసం ఏపీ నుంచి అందించే తెలుగు గంగ నీటి సరఫరాపై ఈ భేటీలో ప్రాథమిక చర్చలు జరిగినప్పటికీ, అసలు సిసలైన కీలక అంశం మాత్రం గోదావరి-కావేరి నదుల అనుసంధానంపైనే నడిచింది. నదుల అనుసంధానంపై సుదీర్ఘకాలంగా స్పష్టమైన ప్రణాళికలతో ఉన్న చంద్రబాబుతో, తమిళనాడు సీఎంగా పగ్గాలు చేపట్టిన విజయ్ ఈ సుదూర జల కల నెరవేర్చేందుకు చేతులు కలపడం అంతర్రాష్ట్ర జల సంబంధాలలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది.కావేరి జలాల పంపిణీ విషయంలో కర్ణాటకతో తమిళనాడు దశాబ్దాలుగా వివాదాలను ఎదుర్కొంటోంది. ఈ శాశ్వత నీటి సంక్షోభానికి నాటి ప్రాజెక్టులే పరిష్కారమని భావిస్తున్న సీఎం విజయ్ ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీని స్వయంగా కలిసి ఒక ప్రతిపాదనను సమర్పించారు. స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలో యుద్ధప్రాతిపదికన గోదావరి-కావేరి అనుసంధాన ప్రాజెక్టును చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు నాయుడు కూడా జాతీయ నదుల అనుసంధానానికి మొదటి నుంచీ గట్టి మద్దతుదారుడిగా ఉండటంతో, ఇద్దరు పొరుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ డ్రీమ్ ప్రాజెక్టుపై ఒకే తాటిపైకి రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.అసలు గోదావరి-కావేరి అనుసంధానం సాధ్యమేనా అనే ప్రశ్న టెక్నికల్, లీగల్ వర్గాల్లో తలెత్తుతోంది. కేంద్ర జలసంఘం , నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ ప్రాథమిక నివేదికల ప్రకారం, సముద్రంలో వృథాగా కలుస్తున్న గోదావరి మిగులు జలాలను కృష్ణా, పెన్నా నదుల ద్వారా కావేరి నదికి మళ్లించడం సాంకేతికంగా సాధ్యమే. గోదావరి బేసిన్‌లోని ఇచ్చంపల్లి, సమ్మక్క బ్యారేజీ లేదా పోలవరం జలాశయం నుంచి దాదాపు 147 టీఎంసీల నీటిని నాగార్జునసాగర్, సోమశిల, నాగార్జునసాగర్ రైట్ కెనాల్, గ్రావిటీ, లిఫ్ట్ పద్ధతుల ద్వారా తమిళనాడులోని గ్రాండ్ ఆనకట్ట వరకు తీసుకెళ్లేలా రూ. 60,000 కోట్లకు పైగా వ్యయంతో డిజైన్లు సిద్ధం చేశారు.ఈ ప్రాజెక్టు నెరవేరితే దక్షిణ భారతదేశంలోని నాలుగు ప్రధాన రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మరియు పుదుచ్చేరిలకు అపారమైన ప్రయోజనాలు చేకూరనున్నాయి. ఏపీలోని రాయలసీమ, ప్రకాశం , నెల్లూరు జిల్లాల కరువు ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు విస్తారంగా లభిస్తాయి. అదే సమయంలో ఏటా తీవ్ర కరవును, తాగునీటి కొరతను ఎదుర్కొంటున్న తమిళనాడులోని డెల్టా జిల్లాలకు , చెన్నై నగర దాహార్తికి కావేరి అనుసంధానంతో శాశ్వత ఉపశమనం లభిస్తుంది. పంట కాలాల్లో కర్ణాటకపై ఆధారపడాల్సిన అవసరం గణనీయంగా తగ్గుతుంది. ఈ ప్రాజెక్టు ఆచరణలోకి రావడానికి ప్రధానంగా మూడు పెద్ద సవాళ్లు అడ్డుగా నిలుస్తున్నాయి. మొదటిది అంతర్రాష్ట్ర జల వివాదాలు. గోదావరిలో మిగులు జలాలు లేవని, ముందస్తుగా తమ నీటి అవసరాలను తీర్చాలని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేస్తుండగా, డిజైన్ల మార్పులపై ఏపీ తనదైన శైలిలో సూచనలు చేస్తోంది. రెండవది భారీ ఆర్థిక భారం. పదుల వేల కోట్లతో కూడుకున్న ఈ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి, కేంద్ర ప్రభుత్వమే 90 శాతం నిధులు సమకూర్చాల్సి ఉంటుంది. మూడవది అటవీ, పర్యావరణ అనుమతులు , వేల ఎకరాల భూసేకరణ అవసరం ఉంటుంది. దక్షిణ భారతదేశాన్ని సుభిక్షం చేసే ఈ చారిత్రక ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడానికి చంద్రబాబు అనుభవం, విజయ్ రాజకీయ పట్టుదల కలవడం శుభపరిణామం. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం, ఏపీ, తమిళనాడుల సంయుక్త విజ్ఞప్తుల ఆధారంగా ప్రత్యేక ఎస్పీవీని ఏర్పాటు చేసి, నిధులు కేటాయిస్తేనే ఈ బృహత్తర జల యజ్ఞం కాగితాల నుంచి క్షేత్రస్థాయిలోకి దిగుతుంది. రెండు రాష్ట్రాల సీఎంల మధ్య జరిగిన ఈ చర్చలు రాబోయే రోజుల్లో ఢిల్లీ స్థాయిలో ఎలాంటి కదలిక తెస్తాయో చూడాలి.

# స్థానిక పోరులో బలమైన వ్యూహం

### ఓటు బదిలీ సాధ్యమేనా?

**విజయవాడ, అక్టోబర్ 16 (జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీ, మున్సిపల్, జడ్పీటీసీ ఎన్నికల వేళ అధికార ఎన్డీయే కూటమిలోని ప్రధాన భాగస్వాములైన తెలుగుదేశం, జనసేన పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు, ఆధిపత్య పోరు రచ్చకెక్కుతోంది. క్షేత్రస్థాయిలో తమ గ్రాఫ్ , ఓటు బ్యాంక్ అత్యంత బలంగా ఉందని రెండు పార్టీల ద్వితీయ శ్రేణి నాయకత్వాలు గట్టిగా నమ్ముతున్నాయి. శాసనసభ ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించామన్న ధీమాతో జనసేన 40 శాతం స్థానాలను డిమాండ్ చేస్తూంటే.. దశాబ్దాల క్షేత్రస్థాయి కేడర్ బలం తమకే ఉందంటూ టీడీపీ స్థానిక నాయకులు ప్రతిఘటిస్తున్నారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో కేవలం పార్టీ బలం లేదా అడిగినన్ని సీట్లు కేటాయించడం మాత్రమే ముఖ్యం కాదు. డివిజన్, వార్డు , గ్రామీణ స్థాయిలో కచ్చితంగా గెలిచే ఆధిపత్యం ఉన్న బలమైన అభ్యర్థులు బరిలో ఉన్నారా లేదా అనేదే అసలు సూత్రం. జనసేన కోరినన్ని స్థానాలు కేటాయించినప్పటికీ, విజయం సాకారం కాకపోతే అది అంతిమంగా కూటమి ప్రభుత్వ ప్రతిష్టకే భంగకరమని టీడీపీ అధిష్టానం భావిస్తోంది. అందువల్లే, కేవలం సీట్ల పంపిణీతో సరిపెట్టకుండా జనసేన తరపున నిలబడే అభ్యర్థుల ఎంపిక, వారి జనాదరణ, విజయావకాశాలపై కూడా టీడీపీ లీడర్‌షిప్ సలహాలు, సూచనలు అందిస్తోంది.ఈ వ్యూహాత్మక సమీకరణాల్లో భాగంగానే బెజవాడ రాజకీయంలో కీలక నేత వంగవీటి రాధాకృష్ణ జనసేన తీర్థం పుచ్చుకోవడం వెనుక పెద్ద ప్లాన్ ఉందనే విశ్లేషణలు వస్తున్నాయి. కృష్ణా, గుంటూరు, ఉమ్మడి గోదావరి జిల్లాల్లో వంగవీటి కుటుంబానికి ప్రత్యేకమైన సామాజిక, రాజకీయ అనుచరగణం ఉంది వంగవీటి రాధా లాంటి ఇమేజ్ ఉన్న నేత పార్టీలో ఉండటం వల్ల అటు కాపు సామాజిక వర్గంతో పాటు స్థానిక స్థానాల్లో కేడర్‌ను ఏకీకృతం చేయడం సులువవుతుందని భావించారు. కిందిస్థాయిలో పార్టీల మధ్య జరుగుతున్న ఈ ఆధిపత్య పోరాటాలు, అభ్యర్థుల మార్పిడులు, అధిష్ఠానాల సలహాలు సాధారణ కేడర్‌లో ఒకింత అసంతృప్తిని రాజేస్తున్నాయి. ఏళ్ల తరబడి గ్రామాల్లో, వార్డుల్లో పార్టీ కోసం కష్టపడిన టీడీపీ, జనసేన స్థానిక నాయకులు తమ సీటు పొత్తులో భాగంగా ప్రత్యర్థి పార్టీకి పోతోందని తెలియగానే తీవ్ర విముఖత చూపుతున్నారు. సామాజిక మాధ్యమాల్లోనూ రెండు పార్టీల అనుకూల హ్యాండిల్స్ ఒకరిపై ఒకరు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించుకుంటుండటం వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తోంది.ఈ పరిణామాలు క్షేత్రస్థాయిలో ఓటు బదిలీ కి పెద్ద అడ్డంకిగా మారతాయా అన్న ఆందోళన కూటమి పెద్దలను వేధిస్తోంది. ఎమ్మెల్యే ఎన్నికల్లో పొత్తు ధర్మం సాఫీగా పనిచేసినప్పటికీ, స్థానిక ఎన్నికలు సంపూర్ణంగా వ్యక్తిగత ప్రభావాలు, బంధుత్వాలు, ప్రాంతీయ విభేదాలపై ఆధారపడి ఉంటాయి. ఒక వార్డులో టీడీపీ అసమ్మతి వర్గం జనసేన అభ్యర్థికి సహకరించకపోవడం లేదా జనసేన కేడర్ టీడీపీ అభ్యర్థికి ఓటు వేయకపోవడం జరిగితే, అది నేరుగా ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారే ప్రమాదం ఉందనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి. వైఎస్సార్‌సీపీని స్థానిక స్థాయిలో కోలుకోకుండా దెబ్బతీయడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు ఈ ఓట్ల బదిలీ సవాలుగా మారింది. ఏరికోరి అభ్యర్థులను బరిలోకి దింపినా, అసమ్మతి నాయకులను ప్రాథమిక దశలోనే ప్రసన్నం చేసుకోలేకపోతే క్షేత్రస్థాయిలో కూటమి అభ్యర్థుల గెలుపు గుర్రాలు నీరుగారే అవకాశాలున్నాయి. అందుకే కేవలం సీట్ల సర్దుబాటే కాకుండా, రెండు పార్టీల స్థానిక కమిటీలను సంయుక్తంగా రంగంలోకి దించేలా సమన్వయ కమిటీల ద్వారా చర్యలు తీసుకుంటున్నారు. స్థానిక ఎన్నికల సమరం కూడా ప్రారంభమైనందున టీడీపీ-జనసేన అగ్రనాయకత్వం ఈ క్షేత్రస్థాయి అసమ్మతిని ఎలా చల్లారుస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

జై భీమ్ POWER OF PEOPLE

# పల్లె వీధుల్లో .. పండుగ నేపథ్యంలో 'క్రేజీ కళ్యాణం'

**అనుపమా పరమేశ్వరన్ నుంచి 'క్రేజీ కళ్యాణం'**
**విలేజ్ నేపథ్యంలో సాగే కథాకథనాలు**
**సంగీత దర్శకుడిగా సురేశ్ బొబ్బిలి**



సాధారణంగా ఒక పెద్ద సినిమా థియేటర్లలో ఉండగా .. మరో పెద్ద సినిమాతో పాటు థియేటర్లకు రావడానికి చిన్న సినిమాలు కాస్త ఆలోచన చేస్తూ ఉంటాయి. అయితే కంటెంట్ పై నమ్మకం ఉన్నప్పుడు పెద్ద సినిమాలతో చిన్న సినిమాలు పోటీపడటం .. విజయాలను అందుకోవడం అప్పుడప్పుడు జరుగుతూ వచ్చింది. అలాంటి ఒక నమ్మకంతో ఇప్పుడు థియేటర్లలో అడుగుపెట్టడానికి సిద్ధమవుతున్న సినిమానే 'క్రేజీ కళ్యాణం'. రేపే (అక్టోబరు 16) ఈ సినిమా విడుదలవుతోంది. ఆల్రెడీ రజనీకాంత్ కథానాయకుడిగా నటించిన 'జైలర్ 2' థియేటర్స్ కి వచ్చింది. తొలి ఆటతోనే పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమా, వీకెండ్ లో మరింత దూకుడు చూపించే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే విజయ్ దేవరకొండ 'రణబాలి' ఈ శుక్రవారం థియేటర్లకు వచ్చేస్తోంది. రష్మిక కథానాయికగా నటించిన ఈ సినిమాపై భారీగానే అంచనాలు ఉన్నాయి. అలాంటి ఈ సినిమాతోనే 'క్రేజీ కళ్యాణం' ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతోంది. అనుపమా పరమేశ్వరన్ .. అఖిల్ రాజ్ .. తరుణ్ భాస్కర్ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమాకి భద్రప్ప గాజుల దర్శకత్వం వహించాడు. గ్రామీణ నేపథ్యంలో .. పల్లె మనుషుల పలకరింపులు నేపథ్యంలో నడిచే కథ ఇది. దసరా పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించే వినోదంతో రూపొందిన కథ కావడం వలన, ఈ సినిమా ఈ పండగకి తప్పకుండా కనెక్ట్ అవుతుందనే నమ్మకంతో టీమ్ ఉంది. సురేశ్ బొబ్బిలి సంగీతాన్ని అందించిన ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్, ఏ స్థాయిలో మెప్పిస్తుందనేది చూడాలి మరి.

# ఎక్కడ చూసినా 'రణబాలి' ముచ్చటనే!

**'రణబాలి'గా విజయ్ దేవరకొండ**
**మూడోసారి ఆయన జోడీ కట్టిన రష్మిక**
**రేపు విడుదలవుతున్న సినిమా**
**రాయలసీమ నేపథ్యంలో నడిచే కథ**
**అభిమానులలో పెరుగుతున్న ఆసక్తి**



కొన్ని రోజులుగా ఎక్కడ చూసినా 'రణబాలి' సినిమాను గురించే అంతా మాట్లాడుకుంటున్నారు. అందుకు కారణం ఈ కథా నేపథ్యం .. విజయ్ దేవరకొండ - రష్మిక విలక్షణమైన లుక్ .. అనే చెప్పాలి. సాధారణంగా ఒక కథకు చరిత్ర తోడైనా .. ఒక పోరాటానికి ప్రేమ తోడైనా ఆ కథపై అందరిలో మరింత ఆసక్తి కలుగుతుంది .. కుతూహలం పెరుగుతుంది. అయితే చరిత్ర .. పోరాటం .. ప్రేమ .. అనే ఈ మూడు అంశాలను కలుపుకుంటూ అల్లుకున్న కథగా 'రణబాలి' కనిపిస్తుంది. రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా, రేపు థియేటర్లలో దిగిపోనుంది. రాహుల్ సాంకృత్యన్ ఇంతవరకూ తెరకెక్కించిన సినిమాలను ఒకసారి పరిశీలన చేస్తే, ఎప్పటికప్పుడు ఆయన ప్రయోగాల దిశగా అడుగులు వేయడం కనిపిస్తుంది. విభిన్నమైన కథాంశాలను ఎంచుకుంటూ .. వాటిని అందంగా ఆవిష్కరించుకుంటూ వెళ్లిన విధానం తెలుస్తుంది. అలా రూపొందిన సినిమానే 'రణబాలి'గా చెప్పుకోవచ్చు. ఇంతవరకూ విజయ్ దేవరకొండ - రష్మిక రెండు సినిమాలలో నటించినప్పటికీ, ఇది పూర్తిగా భిన్నమైనదిగా చెప్పుకోవలసి ఉంటుంది. పెళ్లి తరువాత వాళ్లు కలిసి చేసిన ఫస్టు మూవీగా ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. ఇది ఆంగ్లేయుల కాలంలో .. అంటే 1870లలో జరిగిన ఒక యథార్థ సంఘటన ఆధారంగా రూపొందిన కథగా చెబుతున్నారు. ఆంగ్లేయుల కాలంలో రాయలసీమ ప్రాంతంలో ఏర్పడిన కరవు .. ఆ పరిస్థితులలోను అక్కడి ప్రజల పట్ల వాళ్లు దారుణంగా ప్రవర్తించిన తీరు .. వాళ్ల ధోరణిని ధైర్యంగా ఎదిరించిన ఒక యోధుడి కథగా ఈ సినిమాను రూపొందించారు. డిఫరెంట్ లుక్ తో విజయ్ దేవరకొండ - రష్మిక ఆకట్టుకుంటున్న ఈ సినిమా, కొత్త రికార్డులు నమోదు చేయడం ఖాయమనే టాక్ బలంగా వినిపిస్తోంది.

# అలియా భట్ నుంచి కత్రినా కైఫ్ వరకు.. విదేశీ పౌరసత్వం ఉన్న స్టార్స్ వీరే!





**అలియా భట్‌కు బ్రిటిష్ పౌరసత్వం ఉన్నట్లు సమాచారం**
**కత్రినా కైఫ్ కూడా బ్రిటన్ పౌరురాలే**
**సన్నీ లియోన్‌కు కెనడా, అమెరికా పౌరసత్వాలు ఉన్నట్లు కథనాలు**
**జాక్వెలిన్ ఫెర్నాండెజ్ శ్రీలంక పౌరురాలు**
**నోరా ఫతేహీ కెనడా పౌరసత్వం కలిగి ఉన్నట్లు సమాచారం**

బాలీవుడ్ ప్రముఖ నటుడు ఇమ్రాన్ ఖాన్‌ను వెంటనే దేశం విడిచి వెళ్లాలన్న ముంబై పోలీసుల ఆదేశాలు చర్చనీయాంశం అయ్యాయి. ఈ దేశ పౌరుణ్ని భారత్ నుంచి పంపించడమేంటని పలువురికి సందేహం కలిగింది. కానీ, వాస్తవానికి అతడికి విదేశీ పౌరసత్వం ఉంది. భారత్‌లో ద్వంద్వ పౌరసత్వం విధానం లేదు. దీంతో అతడు భారత పౌరుడు కాదు. అయితే అతనొక్కడే కాదు. బాలీవుడ్‌లో పలువురు ప్రముఖులు భారత్‌లోనే ఉంటున్నప్పటికీ.. వారి పౌరసత్వం మాత్రం విదేశాల్లో ఉండడం గమనార్హం. వాళ్లెవరో చూద్దాం.. అలియా భట్, కత్రినా కైఫ్, సన్నీ లియోన్, ఇమ్రాన్ ఖాన్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్ వంటి ప్రముఖులు ఈ జాబితాలో ఉన్నారు. భారతీయ సినిమాల్లో నటిస్తూ ప్రేక్షకులకు చేరువైన వీరిలో కొందరు బ్రిటన్, అమెరికా, కెనడా, శ్రీలంక, ఫ్రాన్స్ వంటి దేశాల పౌరసత్వం కలిగి ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. 'రాజీ', 'గంగూబాయి కాఠియావాడి', 'రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ' వంటి చిత్రాలతో గుర్తింపు పొందిన అలియా భట్ బ్రిటిష్ పౌరసత్వం కలిగి ఉన్నట్లు సమాచారం. కత్రినా కైఫ్ కూడా బ్రిటన్ పౌరురాలే. 'నమస్తే లండన్', 'జిందగీ నా మిలేగీ దొబారా', 'ఏక్ థా టైగర్', 'టైగర్ 3' వంటి సినిమాలతో ఆమె బాలీవుడ్‌లో విజయవంతమైన కెరీర్‌ను నిర్మించుకుంది. సన్నీ లియోన్‌కు కెనడా, అమెరికా పౌరసత్వాలు ఉన్నట్లు కథనాలు పేర్కొంటున్నాయి. 'జిస్మ్ 2', 'రాగిణి ఎంఎంఎస్ 2', 'ఏక్ పహేలీ లీలా' చిత్రాల్లో ఆమె నటించింది. 'జానే తూ.. యా జానే నా'తో పేరు తెచ్చుకున్న ఇమ్రాన్ ఖాన్ అమెరికా పౌరసత్వం కలిగి ఉన్నట్లు సమాచారం. 'ఢిల్లీ బెల్లీ', 'ఐ హేట్ లవ్ స్టోరీస్' వంటి సినిమాల్లోనూ నటించాడు. 'రాక్‌స్టార్'తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన నర్గిస్ ఫక్రీ అమెరికా పౌరురాలిగా గుర్తింపు పొందింది. 'దిల్‌బర్' పాటతో విశేష ప్రజాదరణ పొందిన నోరా ఫతేహీ కెనడా పౌరసత్వం కలిగి ఉంది. 'మర్డర్ 2', 'కిక్', 'హౌస్‌ఫుల్ 2' వంటి చిత్రాల్లో నటించిన జాక్వెలిన్ ఫెర్నాండెజ్ శ్రీలంక పౌరురాలు. పుదుచ్చేరిలో జన్మించిన కల్కి కొచ్లిన్ ఫ్రాన్స్ పౌరసత్వం కలిగి ఉంది. 'దేవ్ డి', 'జిందగీ నా మిలేగీ దొబారా', 'యే జవానీ హై దీవానీ' చిత్రాల్లో నటించారు. తెలుగు సినిమాలతో కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత బాలీవుడ్‌లోనూ గుర్తింపు తెచ్చుకున్న ఇలియానా పోర్చుగీస్ పౌరసత్వం ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. 'సారాంశ్', 'మాన్‌సూన్ వెడ్డింగ్', 'రాజీ' చిత్రాల్లో నటించిన సోనీ రజ్దాన్ బ్రిటిష్ పౌరసత్వం కలిగి ఉన్నట్లు సమాచారం.

# జైలర్-2' బ్లాక్‌బస్టర్.. రజనీకాంత్‌కు కమల్ హాసన్ అభినందనలు!



**ప్రపంచవ్యాప్తంగా ఘన విజయం సాధించిందన్న కమల్**
**దర్శకుడు నెల్సన్‌కు ప్రత్యేక అభినందనలు**
**'లెజెండ్ నుంచి ప్రశంసలు రావడం ఆనందంగా ఉంది'**
**తలైవర్ అభిమానులకు పండగేనంటున్న ధనుష్**
**తొలి షో చూసి ప్రశంసించిన పలువురు సినీ ప్రముఖులు**

సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన 'జైలర్-2' చిత్రం

ప్రపంచవ్యాప్తంగా ఘన విజయం సాధించిందంటూ ప్రముఖ నటుడు, నిర్మాత, ఎంపీ కమల్ హాసన్ తన స్నేహితుడు రజనీకాంత్‌కు అభినందనలు తెలిపారు. గురువారం విడుదలైన ఈ చిత్రం సూపర్‌హిట్‌గా నిలిచిందని పేర్కొంటూ, రజనీకాంత్‌తో పాటు దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్, సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్, సన్ పిక్చర్స్ బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కమల్ హాసన్ అభినందనలకు స్పందించిన దర్శకుడు నెల్సన్.. లెజెండ్ నుంచి ప్రశంసలు అందుకోవడం ఎంతో ప్రత్యేకమని కృతజ్ఞతలు తెలిపారు. దర్శకుడు లింగుస్వామి సైతం రజనీకాంత్ 51 ఏళ్ల సినీ ప్రయాణంలో 'బాషా' తర్వాత ఆయన తెరపై ప్రభావాన్ని అద్భుతంగా చూపించిన చిత్రంగా 'జైలర్-2' నిలిచిందని ప్రశంసించారు. ముఖ్యంగా తొలి భాగాన్ని పదేపదే చూడాలనిపిస్తోందని, రెండో భాగం అదనపు ఆకర్షణగా ఉందని పేర్కొన్నారు. దర్శకుడు వెంకట్ ప్రభు కూడా చిత్ర బృందాన్ని అభినందించారు. మరోవైపు, తొలి రోజు తొలి ఆటను వీక్షించిన నటుడు ధనుష్.. ఈ చిత్రం తప్పక చూడాల్సిన సినిమాగా అభివర్ణిస్తూ, ప్రతి తలైవర్ అభిమానికీ గొప్ప వినోద విందు అని పేర్కొన్నారు. నటులు విష్ణు విశాల్, సోరి, దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్, నిర్మాత నాగవంశీ తదితరులు కూడా సినిమాను వీక్షించి ప్రశంసించారు. రజనీకాంత్ తెరపై తనదైన శైలిలో ఆకట్టుకున్నారని, నెల్సన్ దర్శకత్వం, అనిరుధ్ సంగీతం చిత్రానికి మరింత ఉత్సాహాన్ని అందించాయని కార్తీక్ సుబ్బరాజ్ కొనియాడారు. మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, మిథున్ చక్రవర్తి, విద్యాబాలన్, హృతిక్ రోషన్, ఎస్.జే. సూర్య తదితర ప్రముఖులు నటించిన ఈ చిత్రం ప్రేక్షకులకు అద్భుతమైన వినోదాన్ని అందించిందని సినీ ప్రముఖులు ప్రశంసిస్తున్నారు.